# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 208, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 09 - అక్టోబర్ - 2024


## అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే నేను రష్యా అధ్యక్షుడిని కలవను..

అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్ ప్రచారంలో జోరు

ఉక్రెయిన్ లేకుండా ద్వైపాక్షిక చర్చలు జరగవు.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఆ దేశమే చెప్పాలి



2

### తాజ్ మహల్‌ను సందర్శించిన
## మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత పర్యటన

భారత్‌కు ఆహ్వానించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు

'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతిసారి భారత్ వెన్నంటి ఉంది



2

## వణికిన ఇజ్రాయెల్..

135 భారీ క్షిపణులతో దాడి చేసిన హిజ్బుల్లా

హైఫాకు ఉత్తరాన ఉన్న ప్రాంతాలను క్షిపణులతో లక్ష్యం

లెబనాన్‌లో మరణించిన సైనిక సిబ్బంది సంఖ్య 11కి చేరుకుంది



2

## పవన్ కల్యాణ్‌పై కేఏ పాల్ ఫిర్యాదు



పంజగుట్ట (హైదరాబాద్): తిరుపతి లడ్డూ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 100 కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏ పాల్ సోమవారం పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పాల్ మాట్లాడుతూ లక్ష లడ్డూలు కల్తీ చేసి అయోధ్యకు పంపించారని అబద్ధపు మాటలు మాట్లాడారని, లడ్డూపై విచారణ జరిగింది జూన్‌లో కాగా, అయోధ్య ప్రారంభోత్సవం జనవరిలో జరిగిందని కల్తీ ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. 14 సెక్షన్ల కింద ఫిర్యాదు చేశానని,ఆర్టికల్ 8 ప్రకారం ఆయన్ను వెంటనే ఉపముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని, లేదా ఆయనే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పవన్‌కల్యాణ్‌కు ఎవరు స్క్రిప్ట్ ఇస్తే.. అది సినిమాల్లో మాదిరి చదువుతున్నాడని, గతంలోనే చెప్పినా వినిపించుకోలేదన్నారు. ఏపీ స్పీకర్, గవర్నర్, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, చీఫ్ జస్టిస్, సీబీఐ అతనిపై విచారణ చేయాలని, వెంటనే పవన్‌కల్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు

# పవన్ తో తగ్గేదే..లే
# లోకేష్ కు ప్రమోషన్..!!

- నందమూరి కుటుంబం నుంచి కొత్తగా డిమాండ్
- పవన్ తో లోకేష్ కు సమాన హోదా పైన ఒత్తిడి
- మరి..చంద్రబాబు నిర్ణయం ఏంటి. ఏం జరగనుంది,,?

### ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు





వివరాలు 2లో..

అమరావతి: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు పార్టీల కూటమి ప్రభుత్వం లో త్వరలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నారు. ఒక్కరికే ఆ అవకాశం ఇచ్చారు. అయితే, సీఎం చంద్రబాబు పైన పార్టీ ముఖ్యులతో పాటుగా నందమూరి కుటుంబం నుంచి కొత్తగా డిమాండ్ వస్తోంది. పవన్ తో లోకేష్ కు సమాన హోదా పైన ఒత్తిడి పెరుగుతోంది. మరి..చంద్రబాబు నిర్ణయం ఏంటి. ఏం జరగనుంది. ఏపీ ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ కు ఇప్పటి వరకు ప్రాధాన్యత కొనసాగుతోంది.

## ఏపీ రాజకీయాల్లో బుడమేరు వరదలు అలజడి



2లో

- కొవ్వొత్తులకే రూ.23 కోట్లా.. రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?
- బుడమేరు వరద సాయం లెక్కలపై వైసీపీ సెటైర్లు
- వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపింది
- అసలు విజయవాడలో 412 డ్రోన్లు ఉన్నాయా?



2లో

### పోలవరానికి రూ.2,800 కోట్లు
## విడుదలచేసిన కేంద్రం

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

పాత బిల్లుల రీయింబర్స్ మెంట్ కింద రూ. 800 కోట్లు, అడ్వాన్సుగా పనులు చేపట్టేందుకు రూ. 2000 కోట్లు విడుదల

# ఆకాశాన్నంటిన టమాటా, ఉల్లి ధరలు



కిచెన్‌కు రానంటున్న టమోటా..!

కోయకుండానే కన్నీరుపెట్టిస్తున్న ఉల్లిగడ్డ..

రూ. 100 దాటేసిన కిలో టమాటా

రూ. 70 వరకు చేరుకున్న కిలో ఉల్లి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తగ్గిన దిగుబడి



ఆంధ్రప్రదేశ్.. తెలంగాణలో టమోటా ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో 20 నుంచి 30 రూపాయలు పలికిన టమాటా ధర ఇప్పుడు భారీగా పెరిగింది. గత పదిహేను రోజుల్లో టమాటా ధర డబుల్ అయింది. ప్రస్తుతం హోల్ సేల్ మార్కెట్‌లో కిలో టమాటా 70 నుంచి 80 రూపాయలు పలుకుతోంది. రిటైల్ అయితే 100 దాటినట్లు తెలుస్తోంది. డిమాండ్‌కు సరిపడ టమాటా రాకపోవడమే ఇందుకు కారణమని చెబుతున్నారు కూరగాయల వ్యాపారులు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాటా పంటలు దెబ్బతిన్నాయని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని చెబుతున్నారు వ్యాపారులు. హైదరాబాద్‌కు తెలంగాణలోని జిల్లాల నుంచే కాకుండా రాయలసీమ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా టమాటా వస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి పంట రాక తగ్గడంతో పాటు..రాష్ట్రంలో దిగుబడి తగ్గటంతో ధరలు పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. సాధారణంగా టమాటా ధర వేసవి కాలంలో ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ధర తక్కువగా ఉండాలి. భారీ వర్షాలతో దిగుబడి తగ్గి ధర పెరిగినట్లు చెబుతున్నారు. ఈ ధరలు మరో నెల పాటు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా..2లో

# మరణశిక్షను ఆపిన సుప్రీంకోర్టు

- పద్నాలుగు సంవత్సరాల క్రితంనాటి కిడ్నాప్, హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తికి మారే అవకాశం ఇవ్వాలి

బప్రస్తుతం దోషి మానసిక స్థితిని టెస్ట్‌లు చేసి ధృవీకరించాలని చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, రీసెర్చ్‌ను కోర్టు కోరింది



న్యూఢిల్లీ: పద్నాలుగు సంవత్సరాల క్రితంనాటి కిడ్నాప్, హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తికి మారే అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఆ దోషికి హైకోర్టు విధించిన మరణశిక్షను నిలుపుదలచేసింది. 2010లో ఏడేళ్ల పిల్లాడిని మిగతా..2లో

### నా మీద కూడా కేసులు నమోదు చేస్తారా
## డీజీపీ గారూ..?

సూటిగా ప్రశ్నించిన కేటీఆర్



2లో

- సాగునీరు లేక.. 24 గంటల కరెంట్ అందక.. చివరకు రైతుబంధు రాక.. రైతన్నలు విలవిలలాడిపోతున్నారు
- యూట్యూబ్ చానెల్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపుతోంది
- అసలు ఈ వీడియోలో తప్పేముంది..? జర్నలిస్టు గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారు..?

### వారి కుటుంబాలకు రూ.5 లక్షలు
# మంజూరు చేయాలి

- బాధిత కుటుంబాలకు కేవలం ఆరు నెలల్లోనే ఈ సాయం అందించాలి
- బాధిత కుటుంబాలు తమ వారిని కోల్పోయిన ఆరు నెలల్లోనే ఈ దరఖాస్తు చేసుకోవాలి
- కుటుంబంలో భార్య, తల్లిదండ్రులు, పిల్లలు ఎవరైనా అప్లై చేయవచ్చు



హైదరాబాద్: తెలంగాణ నుంచి జీవనోపాధి కోసం చాలామంది గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు. అటువంటి వారి కోసం రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వారి కుటుంబాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించింది. దీంతో పండుగ ముందు తీపి కబురు అందించింది ప్రభుత్వం.ముఖ్యంగా తెలంగాణ నుంచి పనికోసం గల్ఫ్ దేశాలు అయిన ఒమన్, ఖతర్, సౌదీఅరేబియా, బహ్రెయిన్, కువైట్ వెళ్తుంటారు.వారు అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు వెళ్లిన అనేక మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించాలని తెలంగాణ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. అలా గల్ఫ్ దేశాలకు వెళ్లి మరణించిన వారి కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ సందర్భంగా సీఎస్ శాంతి మిగతా..2లో

### త్వరలోనే రైతు భరోసా నిధులు
## రైతుల ఖాతాలో వేస్తాం



2లో

రైతు భరోసా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్రంలో 18 వేల కోట్ల రుణమాఫీ కనిపించడం లేదా

హామీల అమలులో మా ప్రభుత్వమే గ్రేట్

శుభోదయం
బుధవారం - 09 - అక్టోబర్ - 2024

# వణికిన ఇజ్రాయెల్..

ఇజ్రాయెల్: హసన్ నస్రల్లా మరణం తర్వాత పెరిగిన ఉద్రిక్తత మధ్య, హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై పెద్ద దాడిని ప్రారంభించింది. హిజ్బుల్లా ఇప్పటివరకు జరిపిన రెండో అతిపెద్ద దాడిగా ఇది పేర్కొంది. సమాచారం ప్రకారం, ఇజ్రాయెల్ దేశ మూడవ అతిపెద్ద నగరమైన హైఫాపై హిజ్బుల్లా రాకెట్లను ప్రయోగించింది. గాజా యుద్ధం మొదటి వార్షికోత్సవం సందర్భంగా.. ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లో భూదాడులను విస్తరించడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా 'ఫాడీ 1' క్షిపణులతో హైఫాకు దక్షిణంగా ఉన్న సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని, 65 కి.మీ. దూరంలో ఉన్న టిబెరియస్ పై మరో దాడిని ప్రారంభించినట్లు సమాచారం. హైఫాకు ఉత్తరాన ఉన్న ప్రాంతాలను క్షిపణులతో లక్ష్యంగా చేసుకున్నట్లు హిజ్బుల్లా తెలిపింది. సోమవారం సాయంత్రం 5 గంటలకు దాదాపు 135 భారీ క్షిపణులతో ఇజ్రాయెల్ భూభాగంలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ ఘటనలలో హైఫా ప్రాంతంలో పది మంది గాయపడినట్లు, అలాగే దక్షిణ ఇజ్రాయెల్ లోని మరో ఇద్దరు గాయపడ్డారని సమాచారం. దక్షిణ లెబనాన్ లోని హిజ్బుల్లా స్థానాలపై తమ వైమానిక దళం విస్తృతంగా బాంబు దాడులు చేస్తోందని, సరిహద్దు పోరాటంలో ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు మరణించారని, దీంతో లెబనాన్‌లో మరణించిన సైనిక సిబ్బంది సంఖ్య 11కి చేరుకుందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. సరిహద్దు జోన్ పట్టణం బింట్ జెబిల్‌లోని మునిసిపల్ భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడిలో 10 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని, ఆదివారం జరిగిన ఇతర వైమానిక దాడులలో దక్షిణ, తూర్పు లెబనీస్ పట్టణాల్లో 22 మంది మరణించారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే నేను రష్యా అధ్యక్షుడిని కలవను..

అమెరికా : అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్ ప్రచారంలో జోరు పెంచారు. ప్రచారంలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే రష్యా- ఉక్రెయిన్‌ల శాంతి చర్చల్లో భాగంగా రష్యా అధ్యక్షుడని కలవబోనని వెల్లడించారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వారి మధ్య శాంతి చర్చల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుస్తారా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా సమాధానం ఇచ్చింది. కాగా, ఉక్రెయిన్ లేకుండా ద్వైపాక్షిక చర్చలు జరగవు.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఆ దేశమే చెప్పాలని కమలా హరీస్ పేర్కొన్నారు. ఇక, ఉక్రెయిన్‌పై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విధానాలపై హారిస్ విమర్శలు గుప్పించింది. ట్రంప్ అధ్యక్షుడిగా ఉండి ఉంటే పుతిన్ ప్రస్తుతం ఉక్రెయిన్‌లోని కైవ్‌లో అధికారాన్ని సాధించేవారని ఆరోపించింది. ఇకపోతే, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ కి మద్దతుగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు తాను వెన్నంటే ఉంటానని మస్క్ తెలిపారు. ఒకవేళ ట్రంప్ గెలవకపోతే అమెరికాకు లాస్ట్ ఎన్నికలని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

### తాజ్ మహల్‌ను సందర్శించిన

# మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

ఢిల్లీ: మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత పర్యటన కొనసాగుతోంది. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన తాజ్ మహల్ ను సందర్శించారు. మాల్దీవుల ప్రథమ మహిళ సాజిదా మొహమ్మద్ తో కలిసి ఆగ్రా చేరుకున్న ముయిజ్జు.. తాజ్ అందాలను వీక్షించారు. ఈ సందర్భంగా అక్కడ ఫొటోలు దిగారు. మరోవైపు తన పర్యటనలో భాగంగా రెండో రోజైన సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీతో ముయిజ్జుల సమావేశం అయ్యారు. సమావేశం అనంతరం జరిగిన జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మొయిజ్జు కీలక వ్యాఖ్యలు చేశారు. తనని భారత్‌కు ఆహ్వానించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. మాల్దీవులలో పర్యటించే వారిలో భారతీయులే అధికం కావడంతో వీరి సమావేశంలో టూరిజం అంశం కూడా ప్రధానంగా చర్చకొచ్చింది. ఇప్పటికే ఎంతో మంది భారతీయులు మాల్దీవులను సందర్శిస్తుంటారని.. భవిష్యత్తులో మరింత మంది సందర్శిస్తారని కోరుకుంటున్నానని మొయిజ్జు అన్నారు. 'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతిసారి భారత్ వెన్నంటి ఉంది. స్నేహ హస్తం అందిస్తోంది. అలాగే తమ దేశ ఆర్థికాభివృద్ధిలో భారత్‌ది ఎంతో కీలక పాత్ర' అని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి మాల్దీవులకు అండగా నిలుస్తోన్న ప్రధాని మోదీతోపాటు భారతీయులకు తాను కృతజ్ఞతలు చెప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్, మాల్దీవుల బంధం వందల ఏళ్ల నాటిదన్నారు. అయితే గతంలో మొయిజ్జు చేసిన వ్యాఖ్యలకు ఈ వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం.

# పోలవరానికి రూ.2,800 కోట్లు విడుదలచేసిన కేంద్రం

అమరావతి: పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రూ. ,800 కోట్ల నిధులను విడుదల చేసింది. పాత బిల్లుల రీయింబర్స్ మెంట్ కింద రూ. 800 కోట్లు, అడ్వాన్సుగా పనులు చేపట్టేందుకు రూ. 2000 కోట్లు విడుదల చేసింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం అయ్యాక కేంద్రం నుంచి ఇంత వేగంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం, నిధుల మంజూరు కావడం ఇదే తొలిసారి అని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. 2014 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తొలుత సొంత నిధులతో పనులు చేయిస్తే వాటికి కేంద్రం దశలవారీగా డబ్బు చెల్లిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 6వేల కోట్లు, వచ్చే ఏడాది రూ. 6,157 కోట్లు మంజూరుకు కేంద్రం ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలాఉంటే.. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలను పోలవరం ప్రాజెక్టుకు సందర్శనకు ఆర్టీసీ బస్సుల్లో తీసుకెళ్లి ఉచితంగా భోజనాల సౌకర్యం కల్పించింది. దీనికి సంబంధించి 2018 డిసెంబర్ నుంచి 2019 మార్చి వరకు ఖర్చు చేసిన నిధులను కాంట్రాక్టర్లకు వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించగా.. 12శాతం వడ్డీతో చెల్లించాలని ఆదేశించింది. దీంతో మొత్తం రూ. 23.11 కోట్ల నిధుల విడుదలకు జలవనరుల శాఖ తాజాగా ఆమోదం తెలిపింది.

### త్వరలోనే రైతు భరోసా నిధులు

# రైతుల ఖాతాలో వేస్తాం

హైదరాబాద్: తెలంగాణ రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న క్రమంలో త్వరలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేస్తామని ప్రకటించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ మేరకు తాజాగా మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

త్వరలోనే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. గాంధీభవన్లో మంత్రులతో కలిసి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు ఈ మేరకు రైతాంగాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మోడీ వ్యాఖ్యలపై తుమ్మల ఫైర్

తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ హామీ అమలు కాలేదని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యల పైన మండిపడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్రంలో 18 వేల కోట్ల రుణమాఫీ కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటివరకు రుణమాఫీ చేశారా అంటూ ప్రశ్నించారు.

హామీల అమలులో మా ప్రభుత్వమే గ్రేట్

హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం లాంటి ప్రభుత్వం ఎక్కడైనా ఉంటే చూపించాలని తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది అయితే అధికారంలోకి రావాలనే బాధ ఇంకొకరిది అని తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. తాము నిత్యం రైతులలోనే తిరుగుతున్నామని, ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తాకేదే కదా అంటూ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

రైతు భరోసా త్వరలోనే

రైతు రుణమాఫీ ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల కొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయని, అధికారులు సాంకేతిక సమస్యలను పరిష్కరించి రైతులకు రుణ మాఫీ అందిస్తున్నారని, ఈ ప్రక్రియ పూర్తికాగానే రైతు భరోసా నిధులు వారి ఖాతాలో వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతు భరోసా విషయంలో బీఆర్ఎస్, బిజెపి చేస్తున్న వ్యాఖ్యలు రైతులు ఎవరూ నమ్మొద్దని తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

# ఇదీ చంద్రబాబు మార్క్ పాలన



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని... ఈ విషయాన్ని కుల మీడియా ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో రాసిందని అన్నారు. టీవీల్లో రోజంతా బ్రేకింగ్ న్యూస్ లు నడిచాయని చెప్పారు. జీవో విడుదలైనా... నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విజయసాయి దుయ్యబట్టారు. చంద్రబాబు కుతంత్రాలు అలాగే ఉంటాయని విమర్శించారు. సమగ్ర శిక్షలో 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 2 నెలలుగా జీతాలు లేవని అన్నారు. ప్రాణాలు రక్షించే 108, 104లో పని చేసే 6,500 మందికి జులై నుంచి నయా పైసా విదల్చలేదని చెప్పారు. వీరే కాదు అనేక డిపార్టుమెంట్లలో వేల మంది చిరుద్యోగుల జీవితాల్లో దసరా, దీపావళి పండుగలు వస్తున్నా... చిమ్మ చీకట్లు తొలగిపోలేదని అన్నారు. 'ఇదీ చంద్రబాబు మార్కు పాలన... దీన్ని మార్పు అనాలంట' అని ఎద్దేవా చేశారు.

# పవన్ తో తగ్గేదే..లే - లోకేష్ కు ప్రమోషన్..!!

మొదటి పేజి తరువాయి



అటు తెలంగాణ, కర్ణాటక, తాజాగా తమిళనాడులో డిప్యూటీ సీఎంలకు తగిన గుర్తింపు ఉంది. ప్రతీ నిర్ణయంలోనూ వారు కీలకంగా ఉంటున్నారు. పవన్ మాత్రం లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. తన శాఖలకే పరిమితం అవుతున్నారు. చంద్రబాబు మాత్రం అవసరమైన ప్రతీ సందర్భంలో పవన్ కు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ కు కేటాయించిన డిప్యూటీ సీఎం హోదా మరెవరికీ ఇవ్వలేదు. మంత్రివర్గ సమావేశంలో సీఎం కు అటు, ఇటు పవన్ - లోకేష్ ఆశీనులవుతున్నారు. దీని ద్వారా పదవి లేకపోయినా పవన్ -లోకేష్ ఇద్దరూ సమానమనే సంకేతాలు ఇస్తున్నారు. ఇక, ఇప్పుడు నందమూరి -నారా కుటుంబంతో పాటుగా చంద్రబాబు సన్నిహిత నేతల నంచి ఒక కొత్త డిమాండ్ తెర మీదకు వచ్చింది. తమిళనాడు స్టాలిన్ పార్టీ, ప్రభుత్వం భవిష్యత్ నేతగా తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా ఉప ముఖ్యమంత్రిని చేసారు. ఇప్పుడు చంద్రబాబు సైతం అదే విధంగా లోకేష్ కు ఉప ముఖ్యమంత్రి హోదా ఇవ్వాలని వారు ముఖ్యమంత్రి పైన ఒత్తిడి చేస్తున్నట్లుగా పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఇప్పటికే సీఎం, డిప్యూటీ సీఎం ఉన్న ప్రభుత్వం - టీడీపీలో లోకేష్ నిర్ణయాలే దాదాపుగా అమలు అవుతున్నాయనే ప్రచారం ఉంది. చంద్రబాబు సైతం లోకేష్ సూచనలకు ప్రాధాన్యత ఇస్తున్నారని..పవన్ అంతా పాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం లేదనే చర్చ ఉంది. ఈ సమయంలో లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. మిత్రపక్షాలుగా బీజేపీ, జనసేన ఉన్నాయి. రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా..మెజార్టీ పరంగా టీడీపీకి ఎలాంటి ఇబ్బంది లేదు. అదే సమయంలో తన వారసుడిగా లోకేష్ కు పార్టీ..ప్రభుత్వం లో మరింత పట్టు పెరిగేలా చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం ఉంది. దీంతో, కొంత కాలం తరువాత టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా.. ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా లోకేష్ కు ప్రమోషన్ ఇచ్చేందుకు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. పవన్ తో బంధం కొనసాగిస్తూనే..లోకేష్ కు ప్రాధాన్యత తగ్గకుండా ఆయనతో సమానంగా ఉప ముఖ్యమంత్రి హోదా ఇవ్వటం ఖాయమనే ప్రచారం సాగుతోంది.

# వారి కుటుంబాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి కూడా మార్గదర్శకాలను కూడా విడుదల చేశారు. ఈ నిర్ణయంతో గల్ఫ్ వెళ్లి మరణించిన బాధిత కుటుంబాలకు కేవలం ఆరు నెలల్లోనే ఈ సాయం అందించాలని జిల్లా కలెక్టర్లను కూడా ఆదేశించారు. బాధిత కుటుంబాలు తమ వారిని కోల్పియిన ఆరు నెలల్లోనే ఈ దరఖాస్తు చేసుకోవాలి. కుటుంబంలో భార్య, తల్లిదండ్రులు, పిల్లలు ఎవరైనా అప్లై చేయవచ్చు. అర్హులైనవారికి రూ.5 లక్షల సాయం అందించనున్నారు. దీనికి బాధిత కుటుంబాలు మరణించిన వారికి వివరాలతోపాటు బ్యాంకు ఖాతా వివరాలు కూడా తెలియజేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా మరణించిన వారి డెత్ సర్టిఫికేట్‌తోపాటు పాస్‌పోర్ట్ కూడా అందించాలి. దీని ద్వారా వారి కుటుంబాలకు నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బు జమా చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. అయితే, ఈ పథకానికి అర్హులు ఎవరు కూడా చెప్పింది ప్రభుత్వం. 2023 డిసెంబర్ 7 తర్వాత గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలు అర్హులు. ఆరు నెలల్లోగా ఈ ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోవాలి. తెలంగాణ రేవంత్ సర్కార్ ఈ కీలక నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా గల్ఫ్ దేశాలకు వెళ్లి తమ ప్రాణాలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆసరాగా ఉంటుంది. ఉపాధి నిమిత్తం మన తెలంగాణ నుంచి అనేక మంది గల్ఫ్ దేశాలకు ప్రతి ఏడాది వెళుతుంటారు. అక్కడ కొంతమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటారు. అందులో కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయినవారు కూడా ఉన్నారు. సొంత ఊరిలో అప్పు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లినవారు కోకొల్లలు. అలాంటి బాధిత కుటుంబాలు తమ ఇంటి పెద్దను కోల్పోవడంతోపాటు ఆ అప్పులు కూడా తీర్చాల్సిన దుస్థితి ఏర్పాడుతోంది. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్ ఈ ఎక్స్‌గ్రేషియా వల్ల ఆ కుటుంబాలకు ఏదో విధంగా ఉపయోగపడుతుంది.

# ఏపీ రాజకీయాల్లో బుడమేరు వరదలు అలజడి




అమరావతి: ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు బుడమేరు వరదలు అలజడి సృష్టిస్తున్నాయి. వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపిందని వైసీపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమర్శిస్తున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లు ఖర్చు చేసిందని చెబుతున్నారని పేర్కొన్నారు. వరదల పేరు చెప్పి వందల కోట్లు కొట్టేస్తారా? సంపద సృష్టి అంటే ఇదేనా అని ఏపీ సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు. మరీ ఇంత టాలెంటెడ్‌గా ఉన్నారంటే అని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇంతలా ఉమ్మేస్తున్నా మీకు సిగ్గులేదా అని ప్రశ్నించారు. విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది. విరాళాల రూపంలో వచ్చిన డబ్బుతో జల్సాలు చేశారని.. ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది. ఆహార సరఫరాకు రూ.368.18 కోట్లు, మంచి నీటి ప్యాకెట్లకు రూ.26.8కోట్లు, వైద్య సహాయానికి రూ.2.8 కోట్లు, నిత్యవసర వస్తువులకు రూ.61.28కోట్లు, కొవ్వొత్తులకు రూ.23.07కోట్లు ఖర్చు చేసినట్లు టీడీపీ లెక్కలు చెబుతున్నారని మండిపడింది. అసలు కొవ్వొత్తులకే రూ.23 కోట్లు ఖర్చు చేయడమేంటని.. రాష్ట్రం మొత్తం దీపావళి పండుగ ఏమైనా చేశారా? ఏంటి ఈ అరాచకమని చంద్రబాబు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. వరదల్లో 412 డ్రోన్ల ద్వారా పాల ప్యాకెట్లు పంచామని కూటమి ప్రభుత్వం చెబుతోందని.. అసలు విజయవాడలో 412 డ్రోన్లు ఉన్నాయా? అని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ అద్దె డ్రోన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. దాతల విరాళాల్ని జేబులో వేసుకుని బాధితులకు భారీగా ఖర్చు పెట్టినట్లుగా దొంగ లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ వరదసాయం అందకపోవడంతో విజయవాడలోని కలెక్టరేట్ చుట్టూ నిత్యం వేలాది మంది బాధితులు తిరుగుతున్నారని తెలిపారు. అయినా కూటమి నేతలకు ఇదేం బుద్ధి అని.. విరాళాల్ని కూడా వదలరా? అని మండిపడ్డారు.

# మరణశిక్షను ఆపిన సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

2010లో ఏడేళ్ల పిల్లాడిని కిడ్నాప్‌చేసి చంపిన కేసులో సుఖ్జీందర్ సింగ్‌కు పంజాబ్, హరియాణా హైకోర్టు ఈఏడాది ఆగస్టులో మరణశిక్ష విధించింది. ఈ శిక్షను సవాల్ చేస్తూ దోషి తరఫున లాయర్ హర్వీందర్ సింగ్ మాన్ సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసును సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాల ప్రత్యేక ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ కేసుకు సంబంధించిన శిక్ష తగ్గింపు నివేదికను బెంచ్ పరిశీలించింది. హత్య జరిగిన కాలంలో 23ఏళ్ల వయసులో నిందితుడు విపరీతమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నాడని, ఆత్మహత్యకు ప్రయత్నించాడని ఆ రిపోర్ట్‌లో ఉంది. 'ఎంతో మారిపోయిన ఇతను ఇకపై సమాజానికి ఏరకంగానూ హానికరం కాదు. 37 ఏళ్ల వయసులో ఇప్పుడు ఇతనిలో సత్ప్రవర్తన వచ్చింది. ఏకంగా మరణశిక్ష విధించేముందు హైకోర్టు ఇతని మానసిక స్థితిపై తుది అవగాహనకు రాలేదు. రిహాబిటేషన్ సెంటర్‌కు పంపే అవకాశం ఇవ్వలేదు' అని నివేదిక పేర్కొంది. 'కుటుంబంలో ఒక్కగానొక్క కుమారుడిని చంపాడు. దీంతో ఆ సామాజిక వర్గంలో ఆగ్రహం పెల్లుబికిందన్న అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. కిడ్నాపర్‌కు పిల్లాడి తండ్రి డబ్బిచ్చినా చంపాడని హైకోర్టు మరణశిక్ష వేసింది' అని నివేదిక వివరించింది. దీంతో కేసు విచారణను 16 వారాలు వాయిదావేసిన సుప్రీంకోర్టు ఈ విషయంలో ప్రొబేషన్ అధికారి నివేదిక ఇచ్చేలా చూడాలని పంజాబ్ సర్కార్‌ను ఆదేశించింది. అమృత్‌సర్ కేంద్ర కారాగారంలో విచారణ ఖైదీగా గడిపిన సమయంలో ఇతని మానసిక పరిస్థితి, తోటి ఖైదీలతో ప్రవర్తన గురించి నివేదించాలని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌ను కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం దోషి మానసిక స్థితిని టెస్టులు చేసి ధృవీకరించాలని చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, రీసెర్చ్‌ను కోర్టు కోరింది.

# ఆకాశాన్నంటిన టమాటా, ఉల్లి ధరలు

మొదటి పేజి తరువాయి



కొత్త పంట చేతికి వచ్చే వరకు ఇవే ధరలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఉల్లి ధరలు కూడా భారీగానే పెరిగింది. రిటైల్ మార్కెట్ లో కిలో ఉల్లి 60 నుంచి 70 రూపాయలు పలుకుతోంది. కేంద్రం ఉల్లి ఎగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ధరలు భారీగా పెరిగాయి. ఐతే సామాన్యులపై భారాన్ని తగ్గించడానికి కేంద్రం బఫర్ స్టాక్‌ను రిలీజ్ చేసింది. అలాగే నాఫెడ్ ద్వారా 35 రూపాయలకే కిలో ఉల్లిని విక్రయిస్తోంది. ఇక, వెల్లుల్లి ధర కూడా భారీగానే పెరిగింది. మంచి క్వాలిటీ ఉన్న వెల్లుల్లి కిలో 500 పలుకుతోంది. ఇక మిగతా కూరగాయల ధరలు కూడా భారీగానే ఉన్నాయి. ఇక స్కిన్ లెస్ చికెన్ కిలో 300లకు పెరిగింది. కోడి గుడ్ల ధరలు కూడా పెరిగాయి. గుడ్డు ఒక్కొటి 6 రూపాయలు పలుకుతున్నాయి. ఇది చాలదు అన్నట్లుగా వంట నూనె ధరలు కూడా పెరిగాయి. దీంతో సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడింది.

### నా మీద కూడా కేసులు నమోదు చేస్తారా డీజీపీ గారూ..?

# సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిన సంగతి తెలిసిందే. సాగునీరు లేక.. 24 గంటల కరెంట్ అందక.. చివరకు రైతుబంధు రాక.. రైతన్నలు విలవిలలాడిపోతున్నారు. అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రేవంత్‌కు ఓటేసి మోసపోయామని కన్నీళ్లు పెడుతున్నారు. మళ్లీ కేసీఆరే రావాలని వేడుకుంటున్నారు అన్నదాతలు. అన్నదాతల దయనీయ పరిస్థితులను ప్రపంచానికి తెలియజేస్తున్న యూట్యూబ్ చానెల్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపుతోంది. నల్లగొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు.. కాంగ్రెస్ పార్టీని అనవసరంగా గెలిపించామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో సాగునీరు వచ్చింది. 24 గంటల నాణ్యమైన కరెంట్ అందింది. ఏడాదికి రెండుసార్లు రైతుబంధు జమ చేసి అప్పుల పాలు కాకుండా చేశారు. కానీ రేవంత్ పాలనలో రైతుబంధు రాక అప్పులపాలవుతున్నామని, మళ్లీ కేసీఆరే రావాలి.. నాతో పాటు మరో పది మందితో కేసీఆర్‌కు ఓట్లు వేయిస్తామని రైతు మల్లయ్య ఆవేదనతో మాట్లాడారు. రైతు మల్లయ్య మాట్లాడిన వీడియోను జర్నలిస్టు గౌతమ్ గౌడ్ యూట్యూబ్‌లో పోస్టు చేశారు. కాంగ్రెస్ పాలనతో అన్నదాతల పరిస్థితి ఇది అని వివరించే ప్రయత్నం చేశారు. అయితే ఈ మల్లయ్య వీడియోపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వీడియోను పోస్టు చేసిన జర్నలిస్టు గౌతమ్ గౌడ్ కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పేముంది..? జర్నలిస్టు గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారు..? అని తెలంగాణ డీజీపీని కేటీఆర్ ప్రశ్నించారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశాను. అతనితో మాట్లాడాను. మరి నాపై కేసు పెడుతారా..? అని డీజీపీని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

### విజయవాడ న్యాయవాదుల బృందం

# రోడ్డు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి



అమరావతి: రాజస్థాన్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురైన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ భార్య జ్యోత్స్న మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు సీఎం సూచించారు.

జ్యోత్స మృతి కలచివేసింది: నారా లోకేశ్

మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గొల్లపల్లి జ్యోత్స్న రాజస్థాన్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరమని, ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్, న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# రైతులను ఆగం పట్టిస్తున్న బ్యాంకు అధికారులు....

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్



దోమ, (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ బృందానికి ఒక హెచ్చరిక బ్యాంకులోని వచ్చిన పేద రైతులకు మీ యొక్క బ్యాంకు కస్టమర్లను గౌరవంగా అడిగి విషయం తెలుసుకున్న తర్వాత వారి యొక్క సమస్యను సాల్వ్ చేయాలని దోమ లోనే ఉన్న బ్యాంకు బృందం ముమ్మాటికి పని చేయడం లేదు ఏదో 10 మంది కస్టమర్లకు చేసి మిగతా టైం లో ఏదో ఒక సమస్య ఉంది అని చెప్పి బోర్డు తిప్పేస్తున్నారు. దయచేసి పేదల కోసం రుణాలు ఇవ్వడానికే ప్రభుత్వము బ్యాంకుల్లో చెప్పడం జరుగుతుంది. దానిని మీరు ఒక వ్యక్తి లోన్ తీసుకోవాలని అనుకుంటే 15 రోజులు తిప్పడం జరుగుతుంది.




అందులో పని చేసే వాళ్ళు చాలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా సరే వచ్చే ప్రతి కస్టమర్ అని పది సార్లు తిప్పకుండా ఒకేసారి పరిష్కారం చెయ్యాలి. అత్యధికంగా దోమ మండలంలో మండలంలోని ఒకే బ్యాంకు ఉండడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఒక్క వ్యక్తి బ్యాంకు పై విమర్శలు చేయడం జరుగుతుంది. దయచేసి ఎమ్మెల్యేను మేము కోరుతున్నాము. ఇంకొక నేషనల్ బ్యాంకు ని మండల పరిధిలో పెడితే బాగుంటది ప్రతి ఒక్క రైతు సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయి.అదేవిధంగా ఒక వ్యక్తి యొక్క తనకు అవసరమయ్యే లోన్ అడిగే విధంగా చేసే అవకాశం ఉంటది ఒకే బ్యాంక్ కావడం వలన కస్టమర్లు బ్యాంకుకు వెళ్లిన టైం లో అక్కడున్న మేనేజర్, గాని ఆపరేటర్స్ గాని చిరాకులతో విసుకుని వారికి ఏం అడిగినా కాదు, లేవు సమాధానం చెప్పడం జరుగుతుంది. మా తరఫున గౌరవ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మన మండలంలోని నేషనల్ బ్యాంకు తీసుకురావాలని కోరుతున్నాం. ఇలా చేసినట్లయితే ఉన్న రైతులు కస్టమర్, వ్యాపారస్తులు, అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఉంటుంది.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కె ఎస్ ఆర్ ట్రస్ట్ చేర్మెన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్):పరిగి నియోజక వర్గం,దోమ మండలం,కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ మాతలి నవరాత్రి ఉత్సవాల భాగంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బొంగు మల్లేష్,వెంకట్రాములు, లింగయ్య,ఆంజనేయులు,దోమ నర్సింలు,మహేష్,శ్రీను, శివ,గోపాల్,భజన భక్త మండలి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి....



దోమ, (శుభోదయం న్యూస్):పరిగి నియోజకవర్గం,దోమ మండలం,మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన సాలేటి రాములు ఈరోజు ఉదయం మరణించినారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జీడి లింగయ్య, దోమ నర్సింలు,వడ్డే సారంగి, శ్రీనివాస్,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు దుర్గాదేవిగా మాత దర్శనం

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : మెదక్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాత దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భవాని మాత శ్రీ దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఆలయ అర్చకులు దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక గోకుల్ షెడ్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవ మండపం నుంచి భక్తులు బోనాలు తీసుకుని రాజగోపురం వద్దకు డప్పు చప్పుళ్ల మధ్య తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.కాగా వనదుర్గమ్మను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకుని బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈసందర్బంగా ఆలయ ఈవో చంద్రశేఖర్,పాపన్నపేట మాజీ ఎంపీపీ పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి,పాలకమండలి మాజీ చైర్మన్ బాలాగౌడ్,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఆధ్వర్యంలో....

# ఖమ్మం జిల్లా వరద బాధితులకు సహాయార్థంగా విరాళాల సేకరణ




రామగుండం, అక్టోబర్08, (శుభోదయం న్యూస్) : స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుడు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో మా వంతుగా విరాళాలు సేకరించి



కార్యక్రమం ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ మేదర్ బస్తి అశోక్ నగర్ విరాళాల సేకరణను కార్యక్రమం నిర్వహించడం జరిగింది విరాళాల సేకరణ మొత్తం డబ్బులు గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిరుద్యోగ కళాకారుడు రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్న, పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గాజుల రమేష్, కాసర్ల రమేష్, దుబాసి శ్రీనివాస్, కోట మహేష్, దొబ్బేట పుష్పలత, శ్రావణి, చిలుక రమాదేవి, రాణి, సాహెన, చిలుక సమ్మయ్య, బొమ్మగా వంశీ, రవివర్మ, బాల శంకర్, పులిపాక బానయ్య, అంబాల సతీష్, ఎండి రజాక్, రాచర్ల రాజు, బియ్యాల తిరుపతి, వందల సంపత్, సింగరేణి సదానందం, బండి రమాదేవి, ఆరేపల్లి నాగరాజు, కన్నూరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు అందజేసిన....

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




రామగుండం, (శుభోదయం న్యూస్): అంతర్గాం మండలంలోని రైతు వేదికలో జరిగిన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిన కార్యక్రమాన్ని నిర్వహించి చెక్కులు అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.అంతర్గం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 102 చెక్కులు 1,02,11,832 కోటి రెండు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఆకెనపల్లి 6 చెక్కులు మొత్తం రూ,600696, ఆంతర్గం చెక్కులు 3 మొత్తం రూ,300348 బ్రమనపల్లి చెక్కులు 10 మొత్తం రూ,1001160, ఎగ్లాస్పూర్ లో 6చెక్కులు మొత్తం రూ 600696, గొలివాడా లో 3 చెక్కులు మొత్తం రూ,300348, కుందన్ పల్లి లో చెక్కులు 11 మొత్తం రూ 1101276, లింగపూర్ లో 11చెక్కులు మొత్తం రూ, మద్రియాల చెక్కులు 2 మొత్తం రూ 200232, మూర్మూర్ చెక్కులు 7 మొత్తం రూ 700812,పోటీయాల లో 13 చెక్కులు మొత్తం రూ 1301508, రాయదండిలో చెక్కులు 17 మొత్తం రూ 1701972, సోమనపల్లి లో చెక్కులు 7 మొత్తం రూ 700812 మరియు ఎల్లంపల్లి చెక్కులు 6 మొత్తం రూ 600696..మంగళవారం రోజున అంతర్గం మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారాక్ చెక్కులు అందజేయడం జరిగింది.మొన్నటి వరకు వివిధ ఎన్నికలు ఉండడం వలన పాలన మొదలు కాలేదు ఇప్పటి నుంచి మండల , గ్రామాల నాయకులు మీరు అందరూ ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న, లేదా వారు దేనికైనా ఇబ్బందులు పడితే నేరుగా అధికారుల దృష్టికి తీసుకొని రండి ఒక్కవేల వారు ఏదైనా కారణాల వలన నిర్లక్ష్యంగా ఉంటే నా దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యలకు పరిస్కారం పొందవచ్చు.నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండే దిశలో వెళ్తున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంరామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందుబాటులో ఉండేలా చూడాలి అని చెప్పిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.రామగుండం నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు చేరువగా ఉంటాయి, మీరు అధైర్య పడద్దు ధైర్యంగా ఉండండి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీ.....



రాజన్న సిరిసిల్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ నేడు ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్పీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడమే టార్చ్ ర్యాలీ ఉదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):గాజువాక పెదగంట్యాడ మండలం 7పొలం7వ వార్డు పరిధిలో గల ఇస్లాంపేట, నడిపూరు రెవిన్యూ గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా నడుపూరు, అప్పికొండ రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంట పొలాలను సందర్శించి గ్రామంలో ఉండే రైతులతో సమావేశమై ఉద్యానవన పంట వివరాలను సేకరించడం మండల ఉద్యానవన శాఖ అధికారిని సోనీ, మరియు మండల వ్యవసాయాధికారిణి శశికళ, పెదగంట్యాడ మండలం పశువైద్యాధికారి విజయ్ కుమార్ పట్నాయక్,77 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు కాకి బాబు, ఉమ్మడి కూటమి పార్టీ రైతులు, నాయకులు,రైతుల ఉద్యానవన పంటలను గ్రామాల్లో ఉండే పశుసాలను సందర్శించి రైతులకు మెరుగైన పోషణ విధానాలను వివరించడం జరిగింది. రైతులు పండించే పంటలకు సోకే చీడపీడలను, పోషక లోపాలను గమనించి తదనుగుణంగా సూచనలు చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ, హార్టికల్చర్ అధికారిని, పశువైద్యాధికారి మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖలలోని వివిధ పథకాలను వివరించారు.ఈ ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు పొలంలో వేసిన పంటలను ఈ-.పంట ద్వారా నమోదు పూర్తి చేసి, ఆయా రైతులకు ఈకేవైసీ చేయడం ద్వారా ఉచిత పంటల భీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రాయితీపై అందించబోయే డ్రోన్ లను, డ్రిప్ ఇరిగేషన్ సంబంధించి పరికరాలనుఅర్హులైన రైతు లకు తీసుకొని ఎరువులు, పురుగు మందులు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పిచికారి చేయడం ద్వారా పంట పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు, మెరుగైన దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు.డాక్టర్ విజయకుమార్ పట్నాయక్ తనపశు సంవర్ధక శాఖ ద్వారా పాడిపశువులకు షెడ్లు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా 90% రాయితీ అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేఎన్ పాలెం సచివాలయ సంక్షేమ కార్యదర్శి చిరికి పెద్ది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందవరపు శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, గండి రవి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ గండివానిపాలెం గ్రామంలో వైసిపి నాయకులు నందవరపు శ్రీనివాసరావు శనివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్,గండి రవి పాల్గొని ముందుగా వెంకటేశ్వర స్వామి ఫోటో ఫ్రేమ్ అందజేసి ఘనంగా శాలువతో సన్మానం చేసి కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు.మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని వెంకటేశ్వర స్వామిని ఆశీస్సులు శ్రీనివాసరావుకు, మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్బవరం వైసిపి నాయకులు,పరవాడ నాయకులు సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు,(కబాడి) పల్లాఅప్పారావు,యలమర్తి బుజ్జి,బంధం వెంకటరమణ,ఉమ్మి అప్పారావు,నందవరపు అప్పలనాయుడు,నారపిన్ని శ్రీనివాసరావు,కనక రాజు,రావాడ నాగేశ్వర రావు, రాంబాబు,త్రినాధరావు,నందవరపు శ్రీనివాసరావు(చిన్న) కరణం రామకృష్ణ, బొబ్బరి శ్రీనివాస్,నందవరపు అప్పలనాయుడు, కరణం హేమంత్,కరణం కేశవ,సేనపతి మారుతి,బొబ్బరి ప్రకాష్,సేనాపతి శివ,నారపిన్ని లోకేష్,గొర్లి పైడి రాజు,కరణం దివాకర్,గవర రమేష్,గనిరెడ్డి వంశీ,మరియు పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన




లింగసముద్రం, (శుభోదయం న్యూస్): ఏపీ మోడల్ స్కూల్ తిమ్మారెడ్డి పాలెం విద్యార్థులు ఒకేషనల్ ఇంటర్నల్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ కె ఎం హాఫ్తర్ తెలిపారు. ఒకేషనల్ కోర్సులో పని అనుభవంలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఐటీ సబ్జెక్టు భాగంగా తిమ్మారెడ్డి పాలెం,ఎర్రరెడ్డి పాలెం సచివాలయం మరియు ఎనోస్ జిరాక్స్ ఆన్లైన్ సెంటర్ ను సందర్శించారు.ఈ పథకం విద్యార్థులకు వృత్తి జీవనంలో ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ తెలియజేయడం జరిగింది. అయితే ఈ కార్యక్రమంలో వోకేషనల్ ట్రైనర్లు ఎం పాండురంగారెడ్డి మరియు టి కిరణ్ కుమార్ పాల్గొనడం జరిగినది.

# పలుచోట్ల పొలం పిలుస్తుంది కార్యక్రమం



టంగుటూరు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని వల్లూరు, సురారెడ్డిపాలెం గ్రామంలో పొలం పిలుస్తే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ, విత్తన శుద్ధి పై అవగాహన దాని ఆవశ్యకతను గురించి తెలపడం జరిగింది. వరి నాట్లు నాటేటప్పుడు నారు కొనలు తుంచి నాటుకున్నట్లయితే, వరి పైరుపై తొలి దశలో ఆశించే పురుగు ఉదృతిని నివారించవచ్చునన్నారు. ముఖ్యంగా వరి సాగు చేసే రైతులు దుక్కిలో తప్పనిసరిగా ఎకరాకి 20 కేజీల జింక్ సల్ఫేట్ నాట్లు వేసే ముందు పొలంలో చల్లుకోవాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీమతి విజయ మాధవి మాట్లాడుతూ గేదెలు ఇన్సూరెన్స్ సెలెజ్ గురించి వివరించారు. అదేవిధంగా గాలి కుంటి వ్యాధి టీకాలు వేయించుకోవాలని సూచించారు. రాయితీపై తమకు యంత్ర పరికరాలు, సెనగ విత్తనాల్లో ఎన్బిజి -119 మరియు బోల్ట్ రకం విత్తనాలు సరఫరా చేయాలని పలు రైతులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.



## సిద్ధవటం మండల విస్తరణ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన మెహతాబ్ యాస్మిన్



సిద్దవటం, అక్టోబర్8, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండల విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పులి రాంసింగ్, వీరపునాయన పల్లి మండల ఈవో పీఆర్డిగా బదిలీ కావడంతో పోరుమామిళ్ల మండలం నుండి సిద్ధవటం మండల విస్తరణ అధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 18 గ్రామపంచాయతీలో ప్రజల మౌలిక వసతులపై గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు నా వంతు కృషి చేస్తానని గ్రామపంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామపంచాయతీలో ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు తొలగించడానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిధిలో ఉన్న 18 గ్రామ పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ సెక్రటరీకి తెలియజేయాలని ఆమె అన్నారు.

## గజలక్ష్మి అలంకారంలో గంగాభవాని, ధనలక్ష్మి అలంకారంలో విజయదుర్గ అమ్మవారు



సిద్దవటం, అక్టోబర్8, (శుభోదయం న్యూస్): మండలంలోని దేవి ఆలయాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా బంగారు పేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారు ఆరవ రోజు మంగళవారం గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఉప్పరపల్లి గ్రామ పంచాయితీ సాయినగర్ లోని బద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో పిఆర్బి హ్యాండ్లూమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ దుర్గ అమ్మవారు ఆరవ రోజు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. టిడిపి నేత పుత్తా బాబు,కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితుడు అమర్నాథ్ శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్చారణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## జిల్లా సర్వోన్నత అధికారి ఆదేశాలను తుంగలో తొక్కిన

### కార్పొరేషన్ ఉద్యోగి



సిద్దవటం, అక్టోబర్ 8, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి కనుములోపల్లి గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 70/3 నందు విస్తీర్ణం 0,70, సెంట్లు గల ప్రభుత్వ భూమిలో ఒక ఉద్యోగి ఆక్రమించి ఒక అమ్మవారి టెంపుల్అని అడ్డంపెట్టి అమావాస్య పౌర్ణమి వేళల్లో పూజలు చేస్తున్నారని వదంతులు వస్తున్నాయి ఈ భూమి నాది అంటూ ఒక భక్తురాలు జిల్లా సర్వోన్నత అధికారికి అర్జీ పెట్టగా సదరు అర్జీని విచారించగా విచారణలో గుడి లోపల అనేది కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియడంతో ఉన్న విషయం జిల్లా సర్వోన్నత అధికారి భూమిలోకి ఎవరు పోకూడదు భూమిలోకి పోతే నిన్ను జైల్లో పెట్టిస్తామని కలెక్టర్ మందలించి అక్కడ బోర్డు ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు హైకోర్టు నందు ఉన్న భూ వివాదం సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎవరు వెళ్లకూడదని ఆదేశించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు ఆ హెచ్చరిక బోర్డును తొలగించిన ఆ ఉద్యోగి,?? మరి రెవిన్యూ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల, ఆ ఆలయంలో ప్రతిరోజు రాత్రిపూట పూజలు జరుగుతుంటాయి.

## రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకే దరఖాస్తుల స్వీకరణ

### అసిస్టెంట్ ఎక్షైజ్ సూపర్డెంట్ రవి



సిద్ధవటం, అక్టోబర్8, (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో నూతన మద్యం పాలసీపై మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇందులో ఎటువంటి అపోహలు ఉండవని మంగళవారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపర్డెంట్ రవి మాట్లాడుతూ ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన మద్యం పాలసీపై,8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మద్యం పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సూచనల మేరకే దరఖాస్తులు తీసుకుంటున్నామని అట్లూరు,1 ఒంటిమిట్ట 2 సిద్ధవటం 5 మద్యం దుకాణాలకు దరఖాస్తులు అందుతున్నాయని కొంతమంది సిద్ధవటంలో మద్యం దుకాణాలపై సలహాలు అడిగారని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సూచన మేరకే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంగళవారం సాయంత్రానికి దరఖాస్తులు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని సోమవారంసాయంత్రానికి ఎక్సైజ్ పరిధిలో 23 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ మద్యం షాపుల దరఖాస్తుదారులు కుప్పాల వెంకటసుబ్బయ్య, కడితం రామ్మోహన్ నాయుడు, అను పుల్లయ్య యాదవ్, బాల్ రెడ్డి, చెంచయ్య నాయుడు, మరికొందరు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ దివ్యాంగుల నాయకుడు గోగన ఆదిశేషు అభ్యర్థనను అంగీకరించిన డిఎంహెచ్వో



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మను కలిసి మెడికల్ క్యాంపు నిర్వహణ గత నెల సెప్టెంబర్ 4వ తారీఖు నిర్వహించి ఉన్నారని నెల రోజులు దాటుతున్న మరో క్యాంపు జరగలేదని దివ్యాంగులు అర్జీలు పెట్టుకొని సాయం కోసం ఎదురు చూస్తున్నారని వీలైనంత త్వరలో మళ్లీ మెడికల్ క్యాంపు నిర్వహించాలని కోరారు జనసేన పార్టీ దివ్యాంగుల నాయకుడు గోగన ఆదిశేషు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ పుట్టుకతో పోలియో వచ్చి మంచానికే పరిమితులైన దివ్యాంగులకు ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేసిందని 90 శాతం అంగవైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని. దివ్యాంగులకు సాయం అందించాలని ఉద్దేశంతో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని సెలవులు వచ్చిన కారణంగా ఈనెల మెడికల్ క్యాంపు ఆలస్యమైందని ఎట్టి పరిస్థితుల్లో నెలాఖరిలోపు మరో క్యాంపు నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందిస్తామని తెలియజేశారు. పాల్గొన్న పాత్రు బాలసుందర్ బాపట్ల తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల నాయకులు.

## దేవి అలంకారం.. దివ్య తేజోమయం

### ధనలక్ష్మి, మహాలక్ష్మి అలంకరణలో భక్తాదులకు దర్శనం



రెంటచింతల, (శుభోదయం న్యూస్): మండలవ్యాప్తంగా దసరా శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రెంటచింతల లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం,ఉట్ల స్తంభాలు వద్ద ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవార్లు ధనలక్ష్మి అలంకరణలో భక్తుల పూజలు అందుకున్నారు. నగదును పుష్పమాలలుగా, తోరణాలుగా తయారుచేసి అమ్మవారికి దేదీప్యమానంగా అలంకరణ చేశారు. విద్యాధనం, హిరణ్యధనం, శక్తి



ధనాలను ప్రసాదించే ధనలక్ష్మి అమ్మవారికి పూజ చేస్తే సకల శుభాలు కలుగుతాయని వేద పండితుల ఉవాచ. ధనలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. అమ్మవారికి చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చక్ర నవవర్ణార్చన, లక్ష్మీ హోమం నిర్వహించారు. కాగా చౌడేశ్వరి ఆలయం, సత్రశాల మల్లికార్జున ఆలయంలో ఉత్సవమూర్తి మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.శరన్నవరాత్రుల్లో శ్రీ మహాలక్ష్మి దేవిని పూజిస్తే సర్వ మంగళ మాంగల్యాలు కలుగుతాయి.అదృష్టం, విలాసం, ఐశ్వర్యం, సంపద, శ్రేయస్సులకు ప్రదాత అయిన లక్ష్మీదేవిని ఉపాసిస్తే అష్టలక్ష్ములుగా అవతరించిన అమ్మవారి అనుగ్రహంతో లక్ష్యం సిద్ధిస్తే లక్ష్మీ కటాక్షం పొందినట్లేనని భావిస్తారు. సాయంత్రం ఆలయాల్లో కుంకుమార్చనలు, అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం ,ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్): సంచలనంగా మారిన ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో నష్టపోయిన ప్రతిఒక్క బాధితుడికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మాజీ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కలసి కోట్లాది రూపాయలకు మోసం చేస్తుంటే బ్యాంకు యంత్రాంగం కళ్లు మూసుకుందా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చిలకలూరిపేట అనుకుంటే నరసరావుపేటలోనూ ఇదే తరహా మోసం వెలుగుచూడడం, అదే మేనేజర్ విజయవాడలోనూ పనిచేయడంతో అక్కడ ఇంకా ఏం చేసి ఉంటారనే అనుమానలు కలుగు తున్నాయన్నారు. ఇదే విషయంపై మంగళవారంం మీడియాకు లేఖ విడుదల చేశారు ప్రత్తిపాటి. ఇంటిదొంగలే కోట్లు కొల్లగొట్టిన ఈ కేసులో సీబీఐ విచారణ కూడా జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకులో మాయం అయిన బంగారం, ఫిక్స్డ్ డిపాజిట్లకు సంబంధించి ప్రతి పైసా ఖాతాదారులకు తిరిగివ్వాలని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి నిర్దుష్టమైన హామీ ఇవ్వడంతో పాటు, నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అసలు ఇంతపెద్దమొత్తంలో మోసం జరిగే వరకు బ్యాంకు ఉన్నతాధికారుల పసిగట్టకుండా ఉండడం విచారకరం అన్నారు ప్రత్తిపాటి. సాధారణంగా ప్రతిబ్యాంకులో బంగారానికి సంబంధించి ఆడిట్ జరుగుతుందని.... కానీ ఈ కేసులో అలా ఆడిట్ జరగలేదా.... లేదంటే ఆ పై స్థాయివాళ్లు కూడా కుమ్మక్కయ్యారా అనే ప్రశ్నలకు బ్యాంకు సమాధానం చెప్పాలన్నారు. నమ్మకంగా, భద్రంగా ఉంటాయని బ్యాంకుల ను ఆశ్రయిస్తే అక్కడ కూడా ఇలా జరిగితే ఎలా ఆలోచించుకోవాలని సూచించారు. డిపాజిట్లు, రుణాలకు సంబంధించి రశీదులపై ఏమైనా అనుమానాలుంటే ఆయాతేదీల సీసీ ఫుటేజీలను పరిశీలించి అయినా బాధితులకు న్యాయం చేయాలి తప్ప, నష్టపోయిన వారిని మరింత ఇబ్బంది పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని, మరొక్కసారి ఇలాంటివాటికి అస్కారం లేకుండా సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

## యువ డైనమిక్ ఆఫీసర్ మాకు ఆర్ డి ఓ గా రావటం మా గిరిజనులకు అదృష్టం

### తిరువీధుల శంకర్ ప్రసాద్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : చీరాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దేవరకొండ అఖిలను సన్మానించిన తిరువీధుల శంకర్ ప్రసాద్ మంగళవారంనాడు చీరాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవర కొండ అఖిలను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్ %డ% నోటరీ. అయినా తోపాటు పులిపాటి రమేష్,శీలం మల్లికార్జున రెడ్డి తో కలిసి మర్యాద పూర్వకంగా కలసి శాలువాపుష్ప గుచ్చాంతో సన్మానించడం జరిగింది మీ లాంటి యువ డైనమిక్ ఆఫీసర్ మాకు ఆర్ డి ఓ గా రావటం మా గిరిజనులకు అదృష్టం మేడం, మీరు చీరాలలోని రోశయ్య యానాది కాలనీలు ఇతర యానాది కాలనీ లలో ఆధార్, రేషన్ కార్డులు వారికి ఇప్పటికి లేవు మా యానాది గిరిజన కాలనీలను పర్యటించి మా యానాది కాలనీలో నివసిస్తున్న యానాదుల సమస్యలు ముఖ్యంగా ఆధార్ రేషన్ కార్డ్ ఇల్లు, ఇళ్ల స్థలాలు పాత ఇల్లు పాడైపోయి ఇల్లు కురుస్తున్నాయి అదే విధంగా వారు టీడీపీ గవర్నమెంట్ లో సిఎం చంద్రబాబు హయాంలో వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించి గవర్నమెంట్ ద్వారా ఇల్లు కట్టించి ఇప్పించాలని మా బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, చీరాల ఎమ్మెల్యే, ఎమ్ ఎమ్ కొండయ్య మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి కృష్ణ కూడా యానాదుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారు. మీరు కూడా మీ వంతుగా యానాదులకు ఆధార్, రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించి సహాయం చేయాలని, అలాగే మీరు మా యానాది కాలనీల సమస్యలను పరిశీలించాలని తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు. ఇందుకు ఆర్ డి ఓ మేడం కూడా యానాది ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి యానాదులకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చినారు.

## గ్రాడ్యుయేట్ ఓటుని నమోదు చేసుకున్న బోండా రవితేజ




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేట్స్ పట్టభద్రుల ఎన్నికల సన్నాహ కార్యక్రమాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన గ్రాడ్ వెడ్స్ ఓట్ల నమోదు పత్రాలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ప్రముఖ న్యాయవాది బోండా రవితేజ, ఆవిష్కరించి కౌంటర్లను ఏర్పాటు చేసి ముందుగా బోండా రవితేజ, వారి ఓటును నమోదు రిజిస్ట్రేషన్ పత్రాలను స్వయంగా పూర్తి చేయడం జరిగినది. గ్రాడ్యుయేట్స్ పట్టభద్రుల ఎన్నికలు అంటే,ఉన్నత విద్యార్హతలు కలిగిన వ్యక్తులు, అనగా పట్టభద్రులు తమ ప్రతినిధిని ఎన్నుకునే ఒక ప్రత్యేకమైన ఎన్నికల ప్రక్రియ అని. ఈ ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తి, తన నియోజకవర్గం వారి అభిప్రాయాలను శాసనసభ లేదా శాసన మండలిలో ప్రతిబింబించే బాధ్యత వహిస్తారు అని. ఏదైనా ఒక గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన వ్యక్తులు ఈ ఎన్నికలలో ఓటు వేయవచ్చు అని. పోయిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నిలిపింది అని, ఎన్నికల జరిగిన 3 గ్రాడ్యుయేట్స్ స్థానాలు టీడీపీ ఖాతాలోకే రావడంతో పార్టీ నేతలు కార్యకర్తలు సంబరాలు అంబరాన్నంటేలా చేసుకున్నారు అని. నవ సమాజానికి పునాదిగా ఉమ్మడి గుంటూరు ,కృష్ణ జిల్లాల పట్టభద్రులు (గ్రాడ్యుయేట్లు) త్వరగా తమ ఓటును హాఫ్/ఆన్లైన్ లో నమోదు చేయించుకుని కూటమి ప్రభుత్వం బలపరిచిన వారిని అఖండ మెజారిటీతో గెలిపించ వలసినదిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు తరపున కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎమ్ సి డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్, బెజవాడ తిరుపతి, కొడాలి వంశీ, బలుసు పాటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రొఫెసర్ బాలగోపాల్ 15వ వర్ధంతి

### గోదావరిఖని చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి క్యాండిల్స్ తో జోహార్ లు అర్పించడం జరిగింది




గోదావరిఖని టౌన్, అక్టోబర్08, (శుభోదయం న్యూస్): వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాలగోపాల్ చేసిన కార్యక్రమాలు హక్కుల ఉల్లంఘన విషయంపై సింగరేణిలో ఓపెన్ కాస్టకు వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం దళిత బహుజనుల రాజ్యాంగం హక్కులను ఉల్లంఘిస్తున్నటువంటి సందర్భంలో ప్రజల గొంతు గా నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను




సమీకరిస్తూ ప్రజల సమస్యల పైన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు తన జీవన శైలి ప్రజల కోసం అంకితం చేసిన ఉద్యమ త్యాగాల కోసం డాక్టర్ బాలగోపాల్ భౌతికంగా మన ముందు లేకున్నా తన చూయించిన ఆశయ సాధన దిశగా ముందుకు పోవాలని ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు పిలుపునివ్వడం జరిగింది నాయకులు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి మానవ హక్కుల వేదిక సీనియర్ నాయకులు అన్వర్ ఐఏఫ్ టీ యు నాయకులు ఏ రాములు ఐఎఫ్టియు. విశ్వనాథ్ భారత నాస్తిక సమాజం ఎలుకటూరి శంకర్ న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు డాక్టర్ జివి రాజు. ఏం రాయమల్లు. బేగ్. శేఖర్. రాయపోషం. రత్నకుమార్. ఉదయ్. బీరయ్య. కనకయ్య. రమేష్. శంకర్. న్యాయవాది. విక్రమ్ సింగ్. తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ భువనేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేడుకల్లో ఆరో రోజు శ్రీ భువనేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి



ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. షష్టి ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు



ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కారం శెట్టి నారాయణ దంపతులు, ఆ గుబ్బ అఖిల్ దంపతులు,దర్శి మస్తాన్ రావు, రాచూరి సురేష్, మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ, ముప్పసాని రాఘవ, ఈనాడు గోపాల్,సరాబు చంద్ర, సేగు కృష్ణయ్య, మునగనూరి సుబ్బారావు, రాచమడుగు వేణు, షష్టి ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన మానసా దేవి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పెళ్లి కానీ యువతి యువకులు మానసా దేవి అమ్మవారిని దర్శించుకుని మొక్కుకుంటే పెళ్లయిపోతుందని ఆ ప్రాంతంలో నమ్మకం అంతేకాకుండా మానసా దేవిని పూజిస్తే అన్ని ఆటంకాలు పోతాయని భక్తుల ప్రగాడ నమ్మకం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజు మానసా దేవి అమ్మవారిని కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, మహా నైవేద్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# బాలలు ఉండవలసింది పనిలో కాదు- బడిలో




సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): మంగళవారం సింగరాయకొండ మండలంలో జరిగిన స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగాక నిర్మూలించేందుకు సింగరాయకొండ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు సాంత్వనా సేవ సమితి (స్వచ్ఛంద సంస్థ) ఈ ఉదయం 6 గంటల నుంచి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పలు దుకాణాలు, ఇటుక బట్టిలు, వద్ద తనికిలు నిర్వహించారు. యజమానులకు పలు సూచనలు చేశారు. పిల్లలతో పనిచేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ శేషారెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మహిళా కానిస్టేబుళు ..సంస్థ డైరెక్టర్ రావినూతల జయ కుమార్, కిషోర్ పాల్గొన్నారు.

# బాలలు ఉండవలసింది పనిలో కాదు- బడిలో




సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): మంగళవారం సింగరాయకొండ మండలంలో జరిగిన స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగాక నిర్మూలించేందుకు సింగరాయకొండ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు సాంత్వనా సేవ సమితి (స్వచ్ఛంద సంస్థ) ఈ ఉదయం 6 గంటల నుంచి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పలు దుకాణాలు, ఇటుక బట్టిలు, వద్ద తనికిలు నిర్వహించారు. యజమానులకు పలు సూచనలు చేశారు. పిల్లలతో పనిచేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ శేషారెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మహిళా కానిస్టేబుళ్లు.సంస్థ డైరెక్టర్ రావినూతల జయ కుమార్, కిషోర్ పాల్గొన్నారు.

# జాతీయ పోటీల్లో విజేతలుగా నిలిచిన భాష్యం విద్యార్థులు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరు భాష్యం స్కూల్ విద్యార్థులు అక్టోబర్ 4న పుదుచ్చేరి లో జాతీయస్థాయిలో జరిగిన మూడవ ఫ్లోర్ కర్లింగ్ పోటీల్లో ఎస్.కె నౌషాద్ బేగం ఉమెన్స్ మిక్సిడ్ లో సిల్వర్ మెడల్ డబుల్స్ లో బ్రాందీ మెడల్ టీం లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా పి సంపత్ కుమార్ మిక్స్ లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ జాతీయ పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పుదుచ్చేరి



ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి స్పోర్ట్స్ మినిస్టర్ నమశ్శివాయలు గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. ఇదిలా ఉండగా మంగళవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ తమిమ్ అన్సరియా మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలైన భాష్యం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ జోనల్ ఎగ్జిక్యూటివ్ శ్రీకృష్ణ గణేష్ స్థానిక బ్రాంచ్ ప్రిన్సిపల్ ఖాదర్ బాషా మరియు వారి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పట్టణంలోని సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్, సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలంపాటి మాలాద్రి, సెల్ పాయింట్ మండల అధ్యక్షులు కే ప్రసాద్ , కార్యదర్శి మహేష్, కోశాధికారి ఏల్చూరి సాయి, ఉపాధ్యక్షుడు రాము , ఉప కార్యదర్శి ఎస్కే షబ్బీర్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సెల్ పాయింట్ అధినేతలు మాట్లాడుతూ సెల్ పాయింట్ యూనియన్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశారు. అంతేకాకుండా హెూల్సేల్ వ్యాపారస్తులు యూనియన్ లో లేనివారికి సరకు అమ్మకూడదని ప్రధాన సమస్యగా తెలియజేశారు. ఫ్యాన్సీ షాపులు , ఇతరత్రా షాపులకు సెల్ ఫోన్ సామాన్లు ఇచ్చిన షాప్ యజమాని పై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ వర్కర్లు, షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# మెంటా నరసింహారావును సన్మానించిన రోమన్ ఐలాండ్ షోరూం నిర్వాహకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు రోమన్ ఐలాండ్ జెంట్స్ షో రూమ్ ను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య, ఆకుపాటి వెంకటేష్ లు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావును షోరూం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# యాదాల వెంకట సాయి కిరణ్ దంపతులను సన్మానించిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నవి. ఈ సందర్భంగా పామూరు పట్టణ ఉపసర్పంచ్ ఆర్యవైశ్య యువ నాయకులు యాదాల వెంకట సాయి కిరణ్ దంపతులు వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు యాదాల దంపతులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# హీరో బైక్ మొదటి సేల్ ను ప్రారంభించిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో స్టేట్ బ్యాంక్ కు ఎదురుగా టిడిపి నాయకులు ఇర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, గోళ్ళ వీరబాబు లు నూతనంగా ప్రారంభించిన హీరో బైక్ షోరూం లో మొదటి సేల్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మంచి గుర్తింపు పొంది తద్వారా వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా జరుగుతున్న దసరా నవరాత్రి వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని 500 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనాలయం శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గుత్తి కుటుంబీకులు ఉభయ దాతలుగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ప్రధానార్చకులు నారాయణ సత్యబాబు స్వామి వివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉభయ దాతలకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

# జూనియర్ వైద్యులకు సంఘీభావంగా 50 మంది వైద్యుల రాజీనామా



కోల్‌కతా : కోల్‌కతా అభయ కేసులో న్యాయం కోరుతూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహారదీక్షకు సంఘీభావంగా 50 మంది సీనియర్ వైద్యులు రాజీనామా సమర్పించారు.ఆర్‌జికర్ ఆస్పత్రిలో మంగళవారం ఉదయం జరిగిన హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ (హెచ్‌ఒడిఎస్) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. “ ఉదయం జరిగిన హెచ్‌ఒడిఎస్ సమావేశంలో 50 మంది సీనియర్ వైద్యులు రాజీనామా లేఖలపై సంతకం చేశారు. ట్రైనీ వైద్యురాలి హత్యాచారం కేసులో న్యాయం కోరుతూ జూనియర్ వైద్యులు చేపడుతున్న పోరాటానికి సంఘీభావం వారు రాజీనామా ప్రకటించారు “ అని సీనియర్ వైద్యులు ఒకరు తెలిపారు. ఎన్ఆర్ఎస్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ సీనియర్ వైద్యులు కూడా రాజీనామా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.వైద్య వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతికి ముగింపు పలకాలని, ట్రైనీ వైద్యురాలికి న్యాయం చేయాలన్న డిమాండ్లతో జూనియర్ వైద్యులకు పశ్చిమబెంగాల్‌కు చెందిన వైద్యుల ఫోరమ్ సంఘీభావం ప్రకటిస్తూ ఓ ప్ర కటన విడుదల చేసింది. తమ డిమాండ్లను నినదిస్తూ.. జూనియర్ వైద్యులు గత నాలుగు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదిన ఆ ప్రకటనలో మండిపడింది. నిరాహార దీక్ష చేపడుతున్న వైద్యుల ఆరోగ్యంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వైద్య సిబ్బంది కూడా

# వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలం, భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై స్థానిక పిహెచ్సి వద్ద సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వారి వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్స్ , ఏ ఎస్ఐ రవీందర్ రెడ్డి , శ్రీధర్, కిరణ్ సింగ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో నిత్యం రోగుల ఆర్తనాదాలతో దద్దరిల్లే ఆస్పత్రి నేడు బతుకమ్మ పాటలు కోలాటాలతో కళకళలాడింది. నిత్యం రోగులకు చికిత్స చేస్తూ మందులతో కుస్తీపడే వైద్య సిబ్బంది నేడు సరదాగా బతుకమ్మ ఆడారు.ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంగళవారం వైద్య సిబ్బంది బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరిపారు.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్.హిమబిందు మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని, తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని, ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు ఉన్న ఆశ్వీయుజ మాసంలో బతుకమ్మ పండుగను నిర్వహించడం తెలంగాణకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశలు, ఫార్మా సిస్టర్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన
## కాంగ్రెస్ సీనియర్ నాయకులు భలేరావు మనోహర్ రావు



రేగొండ, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో నారాయణపూర్ గ్రామంలో ఇటీవల రత్న మల్లయ్య మరణించడం జరిగినది రత్న మల్లయ్య కుటుంబాన్ని ఓదార్చి వారికి 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలే రావు మనోహర్రావు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశానుసారం ఇందులో అందరూ యువకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తకొండ సమ్మయ్య మరియు బొల్లారం భద్రయ్య రత్న మల్లేష్ రత్న అశోక్ పెద్దులు చిలువేరు రమేష్ గోపురాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## దుర్గ మాత పూజ కార్యక్రమంలో
## పాల్గొన్న కె ఎస్ ఆర్ ట్రస్ట్ చేర్మెన్ శరత్ కుమార్ రెడ్డి





దోమ, (శుభోదయం న్యూస్): పరిగి నియోజక వర్గం,దోమ మండలం,కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ మాతలి నవరాత్రి ఉత్సవాల భాగంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన లికేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బొంగు మల్లేష్,వెంకట్రాములు, లింగయ్య,ఆంజనేయులు,దోమ నర్సింలు,మహేష్,శ్రీను, శివ,గోపాల్,భజన భక్త మండలి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మహానుభావుడు - కాన్షీరామ్

బహుజన నాయకురాలు మమత రాజేష్



పరిగి, (శుభోదయం న్యూస్): మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించే వరకు అందుకోసం పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరామ్, పరిగి నియోజకవర్గం బహుజన నాయకురాలు, కండ్లపల్లి మమత రాజేష్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పంజాబ్ రాష్ట్రంలోని రోఫార్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో 1934 మార్చి 15న జన్మించారు. 1959లో పుణె లోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ ఎక్స్ప్లోజివ్స్ సంస్థలో పరిశోధన అధికారిగా నియమితులయ్యారు.రామదాసీ చమర్ కులంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగి తన లక్ష్యా న్ని నిర్దేశించుకున్న అసమాన వ్యక్తి కాన్షీరామ్. అంబేడ్కర్ గురించి తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించిన ఆయన అంబేడ్కర్ సామాజిక, రాజకీయ జీవితాన్ని లోతుగా అధ్యయనం చేశారు. కుల నిర్మూలన పుస్తకం కాన్షీరామ్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది.కుల ప్రాతిపదికన అస్తవ్యస్తంగా ఉన్న సమాజాన్ని మార్చడానికి, నిజాయితీతో కూడిన సమరశీల శక్తిగా ఎదగడానికి బ్రహ్మచర్యం పాటించాలని కఠిన నిర్ణయం తీసుకున్నారు. కాన్షీరామ్‌కి పెళ్లి చేయాలని కుటుంబం నిర్ణయిస్తే బహుజన సమాజమే తన కుటుంబం అని, అంబేడ్కర్ చేపట్టిన మహోన్నత సామాజిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం తన జీవిత లక్ష్యమని, తాను చనిపోయినట్లు తన కుటుంబ సభ్యులందరూ భావించాలని 1965లో తల్లిదండ్రులకు ఉత్తరం రాశారు. దళితుల విముక్తే లక్ష్యంగా ఒక భుజాన సంచితో, పాత సైకిల్‌తో కాళ్లకు చెప్పులు లేకుండా ఊరూరా కరపత్రాలు పంచుతూ ఆకలి, దాహం మరచిపోయి అనేక ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.బోధించు, పోరాడు, సమీకరించు అనే నినాదంతో 1978, డిసెంబర్ 6న 'బామ్ సెఫ్'ను స్థాపించాడు. ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనారిటీ ఉద్యోగులను ఏకం చేసి దోపిడీకి గురవుతున్న తమ జాతి ప్రజల రుణం తీర్చుకోవడమే ధ్యేయంగా ఏర్పడింది. 'పే బ్యాక్ టు సొసైటీ' అనే నినాదంతో సమాజానికి విద్యావంతులైన ఉద్యోగులు తమ మేధస్సును, డబ్బును, ప్రతిభను అందించాలని కాన్షీరామ్ కోరారు. కాన్షీరామ్ కోరిక మేరకు ఎంతో మంది ఉద్యోగులు 'బామ్ సెఫ్' కార్యక్రమాలలో పాల్గొని సమాజ అభివృద్ధికి కృషి చేశారు. రాజ్యాధికారం కోసం కృషి చేయండి అని అంబేడ్కర్ చెప్పిన మాటలు గుర్తు చేస్తూ యువతను చైతన్య పరుస్తూ కశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సమానత్వం కోసం సైకిల్ ర్యాలీ నిర్వహించి బాబా సాహెబ్ ఆశయ సాధకుడిగా చరిత్రలో నిలిచారు.1984 ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి నాడు లక్షలాది ప్రజల ముందు కాన్షీరామ్ పార్టీ పేరు బహుజన సమాజ్ పార్టీ, ఎన్నికల గుర్తు ఏనుగును ప్రకటించారు.984 నుండి జరిగిన ఎన్నికలలో బిఎస్పి తన అభ్యర్థులను నిలబెడుతూ జాతీయ పార్టీలకు గట్టి పోటీని ఇస్తూ ముందుకు సాగింది. 1989లో బిఎస్పి ఉత్తరప్రదేశ్‌లో రెండు లోక్‌సభ, 13 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంది. కాన్షీరామ్ మధుమేహ వ్యాధిగ్రస్థుడు అతను 1994లో గుండెపోటుకు గురయ్యాడు,1995లో అతని మెదడులో ధమని గడ్డకట్టడం మరియు 2003లో పక్షవాతం స్ట్రోక్‌తో బాధపడ్డాడు. అతను 72 సంవత్సరాల వయసులో తీవ్రమైన గుండెపోటుతో 9 అక్టోబర్ 2006న న్యూ ఢిల్లీలో మరణించారని ఆమె అన్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ
## రూ.88 కోట్ల ఎంఓయూ.. ఒప్పందంపై సంతకాలు



రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మరింత పెంపొందించడానికి భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.88.41 కోట్లతో మంగళవారంనాడు ఢిల్లీలో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధనరావు, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సి.హరికిరణ్, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రాష్ట్రంలో ఆహార భద్రత ప్రమాణాల్ని బలోపేతం చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ముందుకొచ్చింది. ఇందుకోసం పూర్తి సహకారాన్ని అందిస్తామని ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధనరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రధానంగా ఏపీలో ఆహార పరీక్షల ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ సుముఖత వ్యక్తం చేసింది. రూ. 20 కోట్లతో తిరుమలలోనూ, మరో రూ.20 కోట్లతో కర్నూలులోనూ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ల్యాబ్‌లను నెలకొల్పేందుకు ఒప్పందం కుదిరింది. అలాగే ఏలూరు, ఒంగోలులలో ప్రాథమిక ఆహార పరీక్షల ప్రయోగశాలల్నిఒక్కొక్కటి రూ. 7.5 కోట్లతో మొత్తం రూ.13 కోట్లతో నెలకొల్పనున్నారు. రాష్ట్రంలో ఆహార శాంపిల్ల సేకరణ, విశ్లేషణ కోసం రూ.12 కోట్లు, ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూ.11 కోట్లు కేటాయించేందుకు ఒప్పందం కుదిరింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబరేటరీలతో పాటు అదనంగా మరో 22 ల్యాబరేటరీలను టర్న్ కీ విధానంలో వినియోగించేందుకు రూ.15 కోట్లు కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది.ఆంధ్రప్రదేశ్‌లో ఆహార భద్రతా ప్రమాణాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవసరమైన మానవ వనరుల్ని, మౌలిక సదుపాయాల్ని కల్పిస్తామని, తాజాగా కుదుర్చుకున్న ఒప్పందం ఇందుకు దోహదం చేస్తుందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్‌లో దేశంలోనే ఏపీ సముచిత స్థానం పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతా అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికల్ని సిద్ధం చేస్తామన్నారు. ప్రతి జిల్లాకొక ఆహార పరీక్ష ప్రయోగశాల కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా అందుకు రూ.15 కోట్లు కేటాయిస్తామని ఏఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమలవర్ధనరావు అంగీకరించారు.రూ.140 కోట్లతో రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మెరుగుపర్చడం ద్వారా గణనీయమైన అభివృద్ధిని సాధించామని ఫుడ్ సేఫ్టీ కమీషనర్ సి.హరికిరణ్ పేర్కొన్నారు. అతి త్వరలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామక ప్రక్రియను ప్రారంభించి పూర్తి స్థాయిలో సిబ్బందిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## యోగి ఆదిత్యనాథ్
## ప్రచారం నిర్వహించిన స్థానాలు విజయం..



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హర్యానా, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారం నిర్వహించారు. అయితే.. ఆయన ప్రచారం చేసిన నియోజకవర్గ స్థానాలన్నీ విజయం నమోదు చేసుకున్నాయి.ఈ ఫలితాలను బట్టి చూస్తే.. సీఎం యోగి ప్రజాదరణ దేశవ్యాప్తంగా ఉన్నట్లు అర్థమవుతుంది. కాగా.. ఎన్నికల ప్రచారానికి బీజేపీ అధిష్టానం యోగి ఆదిత్యానాథ్‌ను దేశం నలుమూలలకు పంపుతోంది. ఈ క్రమంలో.. జమ్మూలోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో సీఎం యోగి సమావేశాలు నిర్వహించారు. ఆ నాలుగు స్థానాల్లోనూ భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ హర్యానాలో 14 సభలు నిర్వహించగా అందులో 9 స్థానాలపై బీజేపీ విజయపతాకం ఎగురవేసింది. అన్ని ఎగ్జిట్ పోల్స్ హర్యానాలో కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో 9 స్థానాల్లో గెలుపొందడం చాలా ముఖ్యం. మిగిలిన ఐదు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. హర్యానాలో నాలుగు రోజులు, జమ్మూలో రెండు రోజులు యోగి సమావేశాలు నిర్వహించారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో యోగి ఆదిత్యనాథ్ ప్రచారం నిర్వహించిన స్థానాలు:సెప్టెంబరు 22న నర్వానా, రాయ్, అసంధ్ లో ప్రచారం నిర్వహించారు. సెప్టెంబరు 28న ఫరీదాబాద్, రాదౌర్, జగద్రి, అటెలిలో ప్రచారం చేశారు. 30 సెప్టెంబరు బవానీ ఖేడా, హన్సి, నార్నౌండ్, పంచకులలో ప్రచారం నిర్వహించారు. అక్టోబర్ 3 షహాబాద్, కలయత్, సఫిడాన్ లో ప్రచారం నిర్వహించారు.

**జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో యోగి ఆదిత్యనాథ్ ప్రచార స్థానాలు ఇవే:**

సెప్టెంబరు 26 రామ్‌గఢ్, ఆర్ఎస్ పురా సౌత్ లో ప్రచారం చేశారు. సెప్టెంబరు 27 రాంనగర్, కథువాలో ప్రచారం నిర్వహించారు.

## నాలుగో జాతీయ అవార్డు
## అందుకున్న మనోజ్ బాజ్ పేయి



ఇప్పటికే 70 వ జాతీయ అవార్డులను ప్రకటించారు. ఈరోజు అంటే అక్టోబర్ 8వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డులను ప్రదానం చేస్తున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము విజేతలందరికీ తన చేతుల మీదుగా అవార్డులు అందజేస్తున్నారు. బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయి మంగళవారం నాల్గవ జాతీయ చలనచిత్ర అవార్డును అందుకున్నారు. ఓటీటీలో విడుదలైన 'గుల్‌మొహర్' చిత్రంలో నటనకు గానూ ఆయనకు ఈ గౌరవం లభించింది. దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ప్రతిష్టాత్మక అవార్డును మనోజ్‌కి అందజేశారు. ఈ అవార్డును గెలుచుకున్నందుకు మనోజ్ తన కృతజ్ఞతలు తెలిపారు. చిత్ర దర్శకుడికి మరియు ఇతర సహ నటీనటులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంత చిన్న సినిమా జాతీయ చలనచిత్ర అవార్డుల్లో నిలవడం పెద్ద విషయమని అన్నారు.మనోజ్ మాట్లాడుతూ, 'నేను గౌరవంగా భావిస్తున్నాను. క్రెడిట్ అంతా నేనే తీసుకోలేను. ఈ సినిమాని నాకు అందించిన దర్శకుడికి, నాతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ, నా పనికి సహకరించిన నా సహనటులందరికీ ధన్యవాదాలు. మనోజ్ తనను తాను అదృష్టవంతుడిగా కూడా అభివర్ణించాడు. మనోజ్ బాజ్‌పేయి ఇంకా మాట్లాడుతూ, 'నన్ను ప్రేమించిన ప్రేక్షకులకు కూడా ధన్యవాదాలు. రాహుల్ వి చిట్టెల దర్శకత్వం వహించిన 'గుల్మోహర్' వారి 34 ఏళ్ల కుటుంబ నివాసం %-% గుల్‌మోహర్ నుండి బయటకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న బహుళ తరాల బాత్రా కుటుంబం చుట్టూ తిరుగుతుంది. ఆయన ఇంకా మాట్లాడుతూ, 'షూటింగ్ సమయంలో షర్మిలా ఠాగూర్ జీ మాతో ఉన్నారు. ఆమె ఆశీస్సులు నాకు ఎప్పుడూ ఉండేవి. గుల్‌మొహర్ తరహా సినిమా ఇంకా రావాల్సిన స్థాయిని సాధించలేదని నాకు ఎప్పుడూ అనిపించేది. అదే సమయంలో గుల్మోహర్‌కు మూడు జాతీయ అవార్డులు రావడం విశేషం. ఇంతకంటే గొప్ప ఆనందం మాకు మరొకటి ఉండదు అని మనోజ్ అన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకు
## తగ్గిన వరద..ప్రాజెక్టు గేట్లు మూసివేత



పుల్కల్,అక్టోబర్ 8 : సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండలంలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు వరద తగ్గుముఖం పట్టింది.వరద తగ్గడంతో ప్రాజెక్టు అధికారులు క్రస్ట్ గేట్లను మూసి వేశారు. మంగళవారం విద్యుదుత్పత్తి కోసం జెన్‌కోకు 2810 క్యూసెక్కులను నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 29.768 టీఎంసీలు నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# విద్యుత్ సిబ్బంది, అధికారులు పొలం బాట పట్టాలి



**హైదరాబాద్, :** ఒక్క నిమిషం కూడా పవర్ పోకుండా చూస్తున్నామని, రైతులకి సోలార్ సిస్టం కూడా అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో కరెంట్ పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యుత్ సిబ్బంది అధికారుల పాత్ర చాలా ప్రాధాన్యత వుంటుందన్నారు భట్టి విక్రమార్క. వ్యవసాయ పంపు సెట్ల ను నెలరోజుల్లోనే ఇస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా.. విద్యుత్ సిబ్బంది అధికారులు పొలం బాట పట్టాలని, ఇక్కడ విద్యుత్ సమస్య రాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పొలాల్లో స్థంబాలు ఒరిగిపోకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు కూడా చాలా ముఖ్యమని, హ్యూమాన్ లాస్ ఎక్కడ జరుగవద్దని ఆయేన అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మనం మారాల్సి వుంటుందని, విద్యుత్ శాఖ కు కూడా స్టాఫ్ కలశాల ఏర్పాటు చేయాలన్నారు. పంచ వ్యాప్తంగా సాంకేతికంగా వస్తున్న మార్పులు ఆ కళాశాల లో నేర్పించలసి వలసి వుంటుందని ఆయన అన్నారు. పదేళ్ల లో పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ లు ఇచ్చామని, ఖాళీలు వున్న ప్రాంతాలని ఐడెంటిఫై చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. సిబ్బంది నియామకం జరుగుతుందని ఆయన తెలిపారు.

# చెదురుతున్న రాహుల్ గాంధీ కల.. తాజా ఫలితాలతో ప్రధానమంత్రి ఆశలు ఆవిరి



రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభ పక్ష నేత రాహుల్ గాంధీని కలను చెరిపేశాయి. భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రతో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించడంతో రాహుల్ చరిష్మా అని వార్తలు వచ్చాయి. ఇక రాహుల్ పరిపక్వత చెందిన నాయకుడిగా ఎదిగాడని.. ఇక నరేంద్ర మోదీకి ప్రధాన ప్రత్యర్థి.. గట్టి పోటీనిచ్చే నాయకుడు రాహుల్ గాంధీ అని చర్చ జరిగింది. తీరా చూస్తే సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నాలుగు నెలల తర్వాత జరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేదు ఫలితాలు వచ్చాయి. ముఖ్యంగా హర్యానా ఫలితాలు మాత్రం ఊహించనివి. రాహుల్ నాయకత్వానికి హర్యానాలో హస్తం పార్టీ తప్పక గెలుస్తుందని అందరూ భావించారు. కానీ అనూహ్యంగా ఫలితాలు వేరుగా వచ్చాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో కూడా అదే పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి విజయం సాధించినా కాంగ్రెస్ పార్టీ మాత్రం అతి తక్కువ స్థానాలు పొందింది. మిత్రపక్షమైన నేషనల్ కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలకు పరిమితమైంది. కూటమి గెలిచిందనే ఆనందం కాంగ్రెస్ శ్రేణులకు లేకుండాపోయింది. అయితే ప్రభుత్వంలో భాగస్వామిగా కాంగ్రెస్ భాగం కానుంది.

### రాహుల్ కల దూరం

లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధానమంత్రి అయ్యే లక్షణాలు రాహుల్ గాంధీలో ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు భావించాయి. ఇండి కూటమి కూడా రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలని భావిస్తున్న క్రమంలో జమ్మూ కశ్మీర్, హర్యానా ఎన్నికలు దెబ్బ కొట్టాయి. ప్రధానమంత్రి అభ్యర్థిత్వానికి కావాల్సిన లక్షణాలు రాహుల్‌లో లేవని తాజా ఫలితాలు తేటతెల్లం చేశాయి. ఈ ఫలితాలతో రాహుల్ ప్రధాని ఆశలు వదులుకోవాల్సిందేనని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక త్వరలో జరుగనున్న మరికొన్ని రాష్ట్రాల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు దక్కకపోవచ్చని సర్వేలు చెబుతున్నాయి. ఒక్క కర్ణాటక మినహా మిగతా చోట్ల కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితులేననే చర్చ జరుగుతోంది. రాహుల్ గాంధీకి ప్రజల్లో ఆదరణ లేకపోవడం.. పార్టీలో కుమ్ములాటలు ఆ పార్టీని దెబ్బతీస్తున్నాయని తెలుస్తోంది. మోదీకి దీటుగా సమాధానం ఇవ్వడంలో రాహుల్ విఫలమవుతున్నారు. ఇంకా నాయకుడిగా పరిపక్వత చెందలేదని.. మరింత రాటుదేలాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఎన్టీఆర్, చిరంజీవి, బాలకృష్ణ, పవన్ సినీ పరిశ్రమ నుండి రాలేదా



తాడేపల్లి: ఏపీలో కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల. మహిళ హెూంమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు నిత్యకృత్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దల్లో చలనం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది. కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఎన్నో దారుణాలు జరిగాయి. కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. దసరా పండుగ మహిళా శక్తికి నిదర్శనంగా చెప్పుకుంటాం. ఇలాంటిది రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయి. మహిళా హెూంమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. పిఠాపురంలో జానీలు పేట్రేగిపోతున్నారు. బాలికపై లైంగిక దాడి జరిగింది. పుంగనూరులో అంజుమ్ కేసులో పోలీసులు సరిగా వ్యవహరించలేదు. ముందుగానే పోలీసులు స్పందిస్తే ఆ పాప బతికేది. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పుంగనూరు వెళ్తున్నారని తెలిసి కూటమి ప్రభుత్వం అక్కడ వాలి పోయింది. అప్పటి వరకు మంత్రులు కనీసం ఆవైపు తొంగి చూడలేదు. సాక్షాత్తూ సీఐ తల్లినే కిడ్నాప్ చేసి హత్య చేస్తే ఇక ఎవరికి చెప్పుకోవాలి?. అసలు ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోంది?. ముచ్చుమర్రి ఘటనలో ఆ చిన్నారి డెడ్‌బాడీని కూడా తీయలేదు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ఘటనపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. కాలేజీలో రహస్య కెమెరాలు పెట్టారని ఆడపిల్లలు వాపోతే పట్టించుకోలేదు. పైగా విద్యార్థులకు సెలవులు ఇచ్చి అందర్నీ బయటకు పంపించేశారు. ఈ ఘటనను సైలెంట్‌గా కేసు క్లోజ్ చేశారు. అసలు కెమెరాలు ఉంటే చూపించమని మంత్రి లోకేష్ అనటం బాధ్యతా రాహిత్యం. వైఎస్ జగన్ పాలనలో ఆడపిల్లలు, మహిళలకు రక్షణ ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితే లేదు. ఎవరూ ఏమీ అడగరులే అని నిర్లక్ష్యమా?. అఘాయిత్యాలు చేస్తున్న వారికి కూటమి ప్రభుత్వం ధైర్యం ఇచ్చి ప్రోత్సాహమిస్తోంది. పార్టీ పెద్దలు చూసుకుంటారులే అని పేట్రేగిపోతున్నారు. ఏపీలో పెరుగుతున్న దారుణాలపై కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. 30వేల మంది మహిళలు మిస్సింగ్ అంటూ హడావుడి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు?. నన్ను వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేశాక టీడీపీ ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు రెచ్చిపోయాయి. అత్యంత దారుణంగా నా గురించి పోస్టులు పెట్టారు. టీడీపీ అఫీషియల్ గ్రూపులో నా గురించి అత్యంత జుగుప్సాకరంగా పోస్టులు పెట్టారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో నాపై పోస్టులు పెట్టారు. నా ఫొటోలను ఫేక్ చేసి దారుణంగా ట్రోల్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా?. సినిమాల్లో పనిచేసిన వాళ్లు రాజకీయాల్లోకి రాకూడదా?. సినీ పరిశ్రమ నుండి వస్తే అంత అలుసుగా ఎందుకు చూస్తున్నారు?. టీడీపీని స్థాపించిన ఎన్టీఆర్ ముందు సినిమా నటుడు కాదా?. చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ నుండి రాలేదా?. టీడీపీలో జయప్రదలాంటి మహిళలు పనిచేయలేదా?. మహిళ అనగానే ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తారా?. నాకు రాజకీయాలు ఎందుకంటూ ప్రశ్నిస్తున్నారు. నాకు రాజకీయాలు ఎందుకో వారందరికీ త్వరలోనే తెలుస్తుంది. మమ్మల్ని మానసికంగా దెబ్బ తీయాలనుకున్నా మేము ఎక్కడా వెనక్కు తగ్గం. వైఎస్సార్‌సీపీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. అసలైన మహిళా శక్తి ఏంటో త్వరలోనే చూపిస్తాం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కారుణ్య నియామకాలపై సందేహాలు.. సమాధానాలు..

ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసులో ఉండగానే అకాల మృత్యువాత పడినప్పుడు, అంతవరకు అతని/ఆమె ఆర్జనపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులకు సామాజిక భద్రతా సూత్రాలకు అనుగుణంగా, కుటుంబ పోషణ నిమిత్తం, అర్హతలు గల కుటుంబ సభ్యులలో ఒకరికి నియమ నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశం కల్పించడం కారుణ్య నియామకాల వెనుక ఉన్న సత్ సంకల్పం. అందుకే ప్రభుత్వం, కారుణ్య నియామక పద్ధతిలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన కుటుంబ సభ్యులకు వెంటనే ఉద్యోగాన్ని కల్పించాలి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. దరఖాస్తు చేసుకున్నా నిరీక్షణ తప్పడం లేదు. అయితే ఇటువంటి నియామకాలకు ఎవరు అర్హులు? ఎటువంటి ధ్రువపత్రాలు సమర్పించాలి? ఎటువంటి విద్యార్హతలు కలిగి ఉండాలి? తదితర అంశాల పట్ల డీడీఓలకు, బాధిత కుటుంబ సభ్యులకు అవగాహన అవసరం.

ఎవరు అర్హులు..

జీవో.687 తేదీ: 3.10.1997 ప్రకారం, చనిపోయిన ఉద్యోగి కుటుంబంలో ఇతరత్రా సంపాదనపరులు లేనప్పుడు భార్య/భర్తపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులు వారి అర్హతల మేరకు ఉద్యోగం పొందుటకు అర్హులు. ఉద్యోగి చనిపోయిన తేదీ నుంచి ఒక సంవత్సరం లోపల ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవాలి. జూనియర్ అసిస్టెంట్ స్కేలుకు మించకుండా ఉన్న పోస్టులలోనూ లేక అంతకంటే తక్కువ స్కేలులో ఉన్న పోస్టులలోనూ నియామకాలు జరుపుతారు. ప్రభుత్వ మెమో నం.140733 తేదీ: 14.11.2003 ప్రకారం, ఈ పథకం కింద ఉద్యోగం పొందుటకు భార్య/భర్తకు అవకాశం కల్పిస్తారు. వారు ఈ నియామక ఉద్యోగం తనకు వద్దు అని అనుకుంటేనే తన సంతానంలోని కొడుకును/కూతురిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది. అయితే ఈ నియామకానికి అర్హులు.. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, కుమారుడు లేక అవివాహిక కుమార్తె, ఆధారపడి జీవిస్తున్న విధవరాలైన కూతురు, నియమ నిబంధనల మేరకు అర్హులైన చెల్లెళ్లకు, తమ్ముళ్లకు, దత్తపుత్రుడు, దత్తపుత్రికకు, వివాహిత అయిన ఒకే కూతురు ఉన్నా లేదా ఇద్దరు వివాహిత కూతుర్లలో ఒకరికి కారుణ్య నియామకాల అవకాశం కల్పించవచ్చు. అలాగే ఉగ్రవాదుల ఘాతకాల వల్ల చనిపోయిన ఉద్యోగి, అసాంఘిక శక్తుల దుశ్చర్యల వల్ల చనిపోయిన ఉద్యోగి, ఉద్యోగంలో ఉంటూ ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి, ఏడు సంవత్సరాల నుండి ఆచూకీ తెలియకుండా అదృశ్యమైన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా ఉద్యోగం కల్పించవచ్చు.

వయస్సు, చదువు అర్హతలు..

జీవో.113 తేదీ: 6.10.2009 ప్రకారం, గుర్తింపు పొందిన ఎయిడెడ్ సంస్థలకు కారుణ్య నియామకాల పథకంను పునరుద్ధరించారు. దీని ప్రకారం కారుణ్య నియామకాలు అట్టి సంస్థలలో కాకుండా జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టవలసి ఉంటుంది. ఈ నియామకాల్లో 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వారిని అదే విధంగా 34 సంవత్సరాలకు మించి వయసున్న వారిని కూడా ఉద్యోగంలో



నియమించుటకు అవకాశం లేదు. అయితే భార్యభర్తల విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది. జీవో.144 తేదీ: 15.6.2004 ప్రకారం భార్య/భర్త ఉద్యోగం చేయదలచినపుడు వారికి గరిష్ట వయోపరిమితిని 45 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఉద్యోగి కుటుంబ సభ్యులలో ఉద్యోగార్హత కలిగిన వ్యక్తి మైనర్‌గా ఉన్నప్పటికీ 16 సంవత్సరాల వయసు ఉన్నప్పటికీ ఉద్యోగానికి అర్హుడు. కానీ 18 సంవత్సరాలు నిండిన తర్వాతే ఉద్యోగం ఇస్తారు. మైనారిటీగా ఉన్న వ్యక్తి సదరు ఉద్యోగి చనిపోయిన వెంటనే దరఖాస్తు చేయవలసి ఉంటుంది. జీవో.612 తేదీ: 30.10.19 91 ప్రకారం శాఖాధిపతుల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి కనీస విద్యార్హతగా డిగ్రీ ఉండాలి. శాఖాధిపతి కార్యాల యం కాకుండా సబార్డినేట్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్ నియామకాలకు కనీస విద్యార్హత ఇంటర్మీడియ ట్‌గా నిర్ణయించడం జరిగింది.

కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తే..

జీవో.969 తేదీ: 27.10.1995 షరతులతో కూడిన కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులు నిర్దేశిత కాల వ్యవధిలో విద్యార్హతలు సకాలంలో పాస్ కానిచో అలాంటి ఉద్యోగులను అటెండర్‌గా గానీ అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగాల్లో గాని అతని అభీష్టం తెలుసుకున్న తర్వాత మరల ఉద్యోగంలో నియమించ వలసి ఉన్నది. ప్రభుత్వ మెమో.నం.58226 తేదీ: 1.5.2001 ప్రకారం కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన వ్యక్తి కుటుంబ సభ్యుల పోషణ భారం వహించాలి. కావున ఆ వ్యక్తికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం కల్పించే ముందు అతని నుంచి కుటుంబ సభ్యులను పోషిస్తానని నిర్లక్ష్యం చేయనని వాగ్దాన పత్రం తీసుకోవాలి. కుటుంబ సభ్యులను పోషించకపోయినా, నిర్లక్ష్యం చేసిన అతన్ని ఉద్యోగం నుంచి తొలగిస్తారని పై ఉత్తర్వులు సూచిస్తున్నాయి. జీవో.612 తేదీ: 30.10.1991 ప్రకారం దివంగత ఉద్యోగి దత్తత తీసుకున్న పుత్రుడు/పుత్రిక కొన్ని షరతులకు లోబడి కారుణ్య నియామకాలు అర్హులు. దత్తత స్వీకారం ఉద్యోగి చనిపోక ముందు కనీసం ఐదు సంవత్సరాల ముందు చట్టబద్ధంగా స్వీకరించి ఉండాలి. జీవో.350 తేదీ: 30.7.1999 ప్రకారం అవివాహిత కూతురు ఉద్యోగం పొందుటకు దరఖాస్తు చేసుకున్న పిదప నియామక ఉత్తర్వులు పొందేలోపు ఆమెకు వివాహం జరిగినా ఈ పథకం కింద ఉద్యోగానికి అర్హురాలుగా పరిగణిస్తారు. జీవో.166 తేదీ: 31.3.2005 ప్రకారం ఉద్యోగంలో ఉంటూ మరణించిన ఉద్యోగ కుటుంబ సభ్యులలో సంపాదనపరులు ఎవరూ లేనప్పుడు భార్య/ భర్త కారుణ్య నియామక అవకాశాన్ని వినియోగించుకోనపుడు అట్టి కుటుంబానికి ప్రభుత్వం పారితోషకం చెల్లిస్తుంది. ఈ పారితోషకం నాలుగో తరగతి ఉద్యోగులకు నలభై వేలు, నాన్ గెజిటెడ్ అధికారులకు అరవై వేలు, గెజిటెడ్ ఉద్యోగులకు ఎనభై వేల చొప్పున చెల్లిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మొత్తాన్ని ఐదు, ఎనిమిది, పది లక్షలకు పెంచారు.

దరఖాస్తు విధానం..

ప్రభుత్వ మెమో.నం.28967 తేది:22-06-2004 ప్రకారం, కారుణ్య నియామకాల క్రింద విధవరాళ్లైతే, వారు ఎక్కడైతే క్షేమంగా ఉండగలరో అక్కడ నియమించాలి. స్వంత జిల్లాలు, చనిపోయిన ఉద్యోగి పనిచేసిన స్థలము, ఏ జిల్లాలో అయినా ప్రెషిడెన్షియల్ ఆర్డరుకు లోబడి ఆమె కోరిన జిల్లాకు పోస్టింగు ఇవ్వవచ్చు. ప్రభుత్వ మెమో.నం.427 తేది 01-07-1991 కారుణ్య నియామకం కింద, మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించు సందర్భంలో జిల్లాలో ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ ఖాళీ పోస్టులు లేనపుడు, ఆర్థిక సంవత్సరంలో 5 పోస్టుల వరకు సృష్టించుటకు జిల్లా కలెక్టర్‌కు అధికారం ఉన్నది. అంతకు మించి పెంచాలంటే ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉంటుంది. ప్రభుత్వం మెమో.3548 తేదీ: 24-03-2012 ద్వారా కారుణ్య నియామకాలు పొందడానికి కుటుంబంలో ఎవరూ సంపాదనపరులు లేరనే దరఖాస్తుతో పాటు ధ్రువీకరణ పత్రం కూడా జతపరచాలి. సర్వీసులో ఉంటూ ఉద్యోగి చనిపోయిన సందర్భాలలో.. పదవీ విరమణ చేసిన తల్లిదండ్రులలో ఎవరైనా సర్వీసు పెన్షను పొందుచున్న సందర్భాలలో, వారిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులెవ్వరూ కారుణ్య నియామకానికి అర్హులు కారు. కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేయు సందర్భంలో దరఖాస్తుతో పాటు మరణ ధ్రువీకరణ పత్రము, చట్టబద్ధత హక్కు పత్రము, విద్యార్హత పత్రములు, పుట్టిన తేదీ వివరాలు తెలుపు పత్రము, దరఖాస్తు చేయు అభ్యర్థి కుటుంబంలో సంపాదనపరులు ఎవరూ లేరంటూ ఇచ్చే స్వయం ధ్రువీకరణ పత్రం, భార్య/భర్త తమ సంతతిలో ఎవరికి ఉద్యోగం ఇవ్వాలనే విషయంలో ఇచ్చే అంగీకార పత్రం, రెవిన్యూ డివిజనల్ అధికారి జారీ చేసిన ఆర్థిక స్థితిని తెలియజేసే పత్రం జత చేయాల్సి ఉంటుంది. కారుణ్య నియామకారుల కోసం దరఖాస్తును ఉద్యోగి ఏ కార్యాలయంలో అయితే చివరగా పనిచేస్తూ మరణించాడో ఆ కార్యాలయపు అధికారికి సమర్పించాలి.

# ప్రాణులు నేర్పే పాఠాలు



ప్రపంచమంతా పచ్చగా ఉందని, తెల్లనివన్నీ పాలని, నల్లనివన్నీ నీళ్లని అనుకుంటే పొరపాటే! రంగు రంగుల లోకంలోనే రకరకాల రాకాసి జంతు ప్రవృత్తులు ఉంటాయి. జంతుతతి నుంచి మనిషి వేరుపడి సహస్రాబ్దాలు గడచిపోయాయి. అయినా, మనుషుల్లోని జంతుప్రవృత్తి పూర్తిగా తొలగిపోలేదు. కొన్ని సందర్భాల్లో జంతువుల కంటే క్రూరంగా, దారుణంగా ప్రవర్తించే మనుషుల ఉదంతాలు వార్తలకెక్కుతుండటం మనకు తెలియనిదేమీ కాదు. ఆకుపచ్చని పచ్చికబయళ్లలో సుతిమెత్తని పచ్చిక మాత్రమే కాదు, విషపూరితమైన పసరిక పాములు కూడా ఉంటాయి. దట్టమైన అడవుల్లో పచ్చని చెట్లూ చేమలు, రంగు రంగుల పువ్వులూ పిట్టలూ పిచుకలూ, జంతువులూ మాత్రమే కాదు, ఏమరుపాటుగా దొరికితే మనుషులను ఫలారం చేసే క్రూరమృగాలు ఉంటాయి. కసిగా కాటు వేసే కాలసర్పాలు ఉంటాయి. కీకారణ్యాల్లో పొంచి ఉండే ప్రమాదాలన్నీ జనారణ్యంలోనూ ఉంటాయి. జనారణ్యంలో అడుగడుగునా తారసపడే చాలా మంది మనుషుల్లో జంతులక్షణాలు కనిపిస్తాయి. మనుషుల్లోని మేకపోతు గాంభీర్యాలు, గోడమీది పిల్లి వాలకాలు, గుంటనక్క తెలివితేటలు అపరిచితమైనవేమీ కాదు. మనుషుల్లోని జంతులక్షణాలను గుర్తించడం వల్లనే విష్ణుశర్మ 'పంచతంత్రం' రాశాడు. జంతు పాత్రల ద్వారా మనుషుల స్వభావాలను తేటతెల్లం చేస్తూ కథలు చెప్పాడు. 'పంచతంత్రం' కథలు చిన్నపిల్లలకు కూడా తేలికగా అర్థమవుతాయి. ఆ తర్వాత చాలాకాలానికి జార్జ్ ఆర్వెల్ 'యానిమల్ ఫామ్' రాశాడు. ఇది కూడా దాదాపు 'పంచతంత్రం'లాంటి ప్రయోగమే! 'పంచతంత్రం' నాటికి, 'యానిమల్ ఫామ్' నాటికి సమాజం చాలా మారింది. 'యానిమల్ ఫామ్'లో దోపిడీ సమాజంలో నలిగిపోతున్న మనుషుల పరిస్థితిని, శ్రమదోపిడీలో నలిగిపోయేవారి స్వేచ్ఛాభిలాషను, వారి స్వేచ్ఛకు తూట్లు పొడిచే శక్తుల కుతంత్రాలను జంతుపాత్రల ద్వారా ఆర్వెల్ చెప్పాడు. జంతువులను పాత్రలుగా చేసుకుని కథలు చెప్పడం 'పంచతంత్రం'తోనే మొదలు కాలేదు.'పంచతంత్రం' దాదాపుగా క్రీస్తుశకం ఐదో శతాబ్ది నాటిది. అంతకు దాదాపు వెయ్యేళ్ల ముందే- క్రీస్తుపూర్వం ఆరో శతాబ్దికి చెందిన గ్రీకు బానిస ఈసప్ ఇలాంటి కథలనే ఎన్నో చెప్పాడు. ప్రాచీన రోమన్ సాహిత్యంలోని 'ఫెడ్రస్ కథలు', గ్రీకు సాహిత్యంలోని బాబ్రియస్ కథలు ఇలాంటివే! ఫ్రెంచ్ సాహిత్యంలోని 'లా ఫోంటేన్ ఫేబుల్స్' కూడా ఇలాంటివే!'లా ఫోంటేన్ ఫేబుల్స్' రచయిత జీన్ డి లా ఫోంటేన్ ప్రాచ్య, పాశ్చాత్య దేశాల్లో ప్రచారంలో ఉన్న జంతువుల పాత్రలు ప్రధానంగా ఉన్న కథలను సేకరించి, పదిహేడో శతాబ్దిలో ఈ కథల పుస్తకాలను పన్నెండు భాగాలుగా వెలువరించాడు. జంతువులను ప్రధాన పాత్రలుగా చేసుకున్న ఈసప్ కథలు, పంచతంత్ర కథలు అనేక ప్రపంచ భాషల్లోకి అనువాదం పొందాయి. ఇవి ఈనాటికీ తాజాగానే ఉన్నాయి. ఇప్పటి సమాజంలో సంచ రిస్తున్న మనుషుల స్వభావాలు పంచతంత్ర కథల్లోనూ, ఈసప్ కథల్లోనూ కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి.

మనుషుల స్వభావాలను జంతువులకు ఆపాదించి చెప్పడం సమస్త భాషల సాహిత్యంలోనూ ఒక పురాతన కళాత్మక పద్ధతి. ఓపిక ఉన్న రచయితలు కథలు చెప్పారు. అనుభవం ఉన్నవాళ్లు సామెతలను సృష్టించారు. మన పురాణాల్లోనూ జంతువులు, పక్షులు పాత్రలుగా ఉన్న పిట్ట కథలు కనిపిస్తాయి. బైబిల్‌లోనూ జంతువుల గురించిన సామెతలు ఉన్నాయి. 'సోమరీ! చీమల యొద్దకు వెళ్లుము. వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము. వాటికి న్యాయాధిపతి లేకున్నను, పై విచారణకర్త లేకున్నను, అధిపతి లేకున్నను అవి వేసవి కాలమందు ఆహారము సిద్ధపరచుకొనును. కోత కాలమందు ధాన్యము కూర్చుకొనును'- ఇది బైబిల్ సామెతల గ్రంథంలోనిది. చీమను చూసి కష్టపడటం నేర్చుకోవాలని సోమరులకు చేసే హెచ్చరిక ఇది. ప్రాచీన సాహిత్యంలో జంతుపాత్రలు ఉన్న కథలు, జంతువులపై ప్రాచుర్యంలో ఉన్న సామెతలు మానవ స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ప్రవర్తన లోపాలను ఎత్తిచూపి, సుతిమెత్తని హెచ్చరికలు చేస్తాయి. వీటిని పూర్తిగా ఆకళింపు చేసుకుంటే చాలు, మనుషులు మనుషుల్లా తయారవడం కష్టమేమీ కాదు. వీటిని పిట్ట కథల్లా కొట్టిపారేసే అతితెలివిపరులు జంతువుల కంటే హీనంగా మిగులుతారు. కానికాలం దాపు రించినప్పుడు దిక్కుతోచని గడ్డు పరిస్థితుల్లో చిక్కుకుని, నానా అవస్థలు పడతారు. మహాభారతంలోని 'కాకి హంస'ల కథ ఒక చిన్న ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఒక రాజ్యంలో ధనికుడైన వర్తకుడు ఉండేవాడు. ప్రతిరోజూ ఒక కాకి అతడి పెరటి గోడ మీద వాలేది. వర్తకుడి పిల్లలు దానికి తమ ఎంగిళ్లు పెట్టేవారు. ఎంగిళ్లు తిన్న కాకి వారికి బాగా మాలిమి అయింది. ఎంగిళ్లు తిని తెగబలిసిన కాకి ఒకనాడు ఏకంగా హంసలతో పందేనికి తెగబడి, భంగపడింది. ఈ కథను కురుక్షేత్రంలో శల్యుడు కర్ణుడికి చెప్పాడు. కర్ణుడికి కథలోని నీతి తలకెక్కలేదు. ఫలితం ఏమైందో మనకు తెలిసిందే! కొందరు ఇప్పటికీ ఎంగిళ్లు తిని బలిసిన కాకుల్లాగే ఎగిరెగిరి పడుతుంటారు. ఇలాంటి స్వభావం ఉన్నవాళ్లు రాజకీయ రంగంలోను, సాహితీ సాంస్కృతిక రంగాల్లోను, వివిధ రకాల వృత్తి ఉద్యోగాల్లోనూ ఉంటారు. ఎవరో పెట్టే ఎంగిలి మెతుకులు తిని బలిసి, విర్రవీగినంత కాలం కాకికి తన బలహీనత ఏమిటో ఎరుక పడనట్లే, ఇలాంటి స్వభావం ఉన్నవారికి ఎప్పటికీ ఈ కథల్లోని మర్మం అవగతం కాదు. మానవ సమాజంలో బతుకుతున్నా, వారు ఎప్పటికీ సంపూర్ణ మానవులు కాలేరు.

# ఆకాశంలో సగానికి అన్యాయమా!



దేశం మొత్తాన్ని కుదిపేసిన 'నిర్భయ' ఉదంతం తర్వాత నాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ జేఎస్ వర్మ కమిటీ వైవాహిక బంధంలో జరిగే అత్యాచారం (మారిటల్ రేప్) గురించి ప్రస్తావించి దాన్ని నేరంగా గుర్తించాలని సిఫార్సు చేసినప్పుడు 'మర్యాదస్తులు' నొచ్చుకున్నారు. ఆ చర్య వివాహ బంధాన్ని విచ్ఛిన్నం చేయదా... వారి పిల్లల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చదా అని చాలామంది ప్రశ్నించారు. ఈ అంశంపై అంతకు చాన్నాళ్ల ముందే వివిధ స్థాయిల్లో చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా ఆ విషయమై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ముందు దాఖలు చేసిన అఫిడవిట్ మళ్లీ దాన్ని ఎజెండాలో తెచ్చింది. దాంపత్య జీవితంలో ఉండే లైంగిక సంబంధం పరస్పర అన్యోన్యత ఆధారంగా ఏర్పడుతుందనీ, దాన్ని కేవలం 'సమ్మతి' అనే పదంలో కుదించటం అసాధ్యమనీ అఫిడవిట్ అంటున్నది. గతంలోని భారత శిక్షాస్మృతి (ఐపీసీ) అయినా, దాని స్థానంలో అమల్లోకొచ్చిన భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) అయినా దాంపత్య జీవితంలో జరిగే అత్యాచారానికి మినహాయింపునిచ్చాయి. అత్యాచారానికి ఎలాంటి శిక్ష విధించాలో ఐపీసీ సెక్షన్ 375 నిర్దేశిస్తూ ఈ నేరానికి పాల్పడే భర్తకు మినహాయింపునిచ్చింది. బీఎన్ఎస్ఎస్‌లో ఈ సెక్షన్ 63గా మారింది. మినహాయింపు కూడా యథాతథంగా కొనసాగింది. భార్య వయస్సు 18 యేళ్లు దాటిన పక్షంలో భర్త జరిపే అత్యాచారానికి మినహాయింపు ఉంటుందని చట్టం చెబుతోంది. ఈ మినహాయింపును రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తే మొత్తం వివాహ వ్యవస్థపైనే అది తీవ్ర ప్రభావం చూపగలదని కేంద్ర ప్రభుత్వ అఫిడవిట్ హెచ్చరిస్తోంది. చట్టంలో ఉన్న మినహాయింపు అత్యాచారం చేయటానికి భర్తకిచ్చే లైసెన్సు కాదంటూనే ఆ అంశాన్ని చట్టంవైపుగా కాక సామాజిక కోణం నుంచి చూడాలని అభిప్రాయపడింది. సంబంధిత పక్షాలన్నిటితో, రాష్ట్రాలతో చర్చించాక చట్టసభ తీసుకోవాల్సిన నిర్ణయం గనుక న్యాయస్థానం జోక్యం చేసుకోరాదని తెలిపింది. భార్య సమ్మతికి రక్షణ కల్పించేందుకు ఇప్పుడున్న చట్టాల్లో ఏర్పాట్లున్నాయనీ, గృహ హింస చట్టంవంటివి రక్షణగా నిలుస్తాయనీ చెప్పింది. నేరం ఒకటే అయినప్పుడు దాన్ని వేర్వేరు చోట్ల వేర్వేరు రకాలుగా ఎలా పరిగణిస్తారు? హత్య జరిగితే అది చోటుచేసుకున్న ప్రాంతాన్ని బట్టి దాన్ని హత్యాయత్నంగా అనుకోగలమా? పరిచితుడో, అపరిచితుడో మహిళపై అత్యాచారం చేస్తే దానికి శిక్ష ఉన్నప్పుడు... భర్త అదే పనిచేసినప్పుడు మినహాయింపు ఇవ్వటం ఏ రకంగా న్యాయం 2022లో ఢిల్లీ హైకోర్టులో మారిటల్ రేప్‌పై పిటిషన్ దాఖలైనప్పుడు ఇద్దరు సభ్యుల ధర్మాసనంలో ఒకరు మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించాలని అభిప్రాయపడితే, అది సరికాదని మరో న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అనంతరం కర్ణాటక, గుజరాత్ హైకోర్టులు రెండూ మారిటల్ రేప్‌ను నేరంగా గుర్తించాల్సిందేనని తీర్పులు వెలువరించాయి. మన పౌరులైనా, విదేశీ పౌరులైనా చట్టం ముందు అందరూ సమానులనీ, అందరికీ సమానమైన రక్షణ లభిస్తుందనీ రాజ్యాంగంలోని 14వ అధికరణ చెబుతోంది. భర్త చేసే అత్యాచారం నేరంగా పరిగణించకూడదని మినహాయింపునివ్వటం వివాహ బంధంలోని మహిళకు ఈ అధికరణ వర్తించబోదని చెప్పటం కాదా? కానీ కేంద్రం అలా అనుకోవటం లేదు. ఇది పెళ్లయితే స్త్రీ తన హక్కును కోల్పోతుందని పరోక్షంగా చెప్పటం కాదా? మన దేశంలో వివాహ వ్యవస్థను ఎంతో పవిత్రమైనదిగా పరిగణిస్తారన్న అఫిడవిట్ అభిప్రాయంతో విభేదించనవసరం లేదు. అలాగే వివాహ వ్యవస్థకుండే బహుముఖ పార్శ్వాల్లో భార్యాభర్తల లైంగిక సంబంధం ఒకటి మాత్రమేనని చేసిన వాదననూ తప్పుబట్టనవసరం లేదు. కానీ సామాజిక విశ్వాసాలకూ, రాజ్యాంగ విలువలకూ మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు ఒక గణతంత్ర రాజ్యం రాజ్యాంగ విలువలకు మాత్రమే ప్రాధా న్యమివ్వాలి. దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. దాదాపు అన్ని సమాజాల్లోనూ భిన్న ఆధిపత్య ధోరణులు అల్లుకుపోయి వుంటాయి. పితృస్వామిక సమాజాల్లో స్త్రీలపై ఆధిపత్యం సాధించటానికి పురుషుడి చేతిలో అత్యాచారం ఒక ఆయుధం. దీన్ని చాలా ముందుగా గుర్తించబట్టే సోవియెట్ యూనియన్ 1926లో మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణిస్తూ చట్టం తీసుకొచ్చింది. ఆ తర్వాత 1950లో జెకోస్లోవేకియా, 1969లో పోలెండ్ ఈ మాదిరి చట్టాలు చేశాయి. ఇవన్నీ అప్పటికి సోషలిస్టు రాజ్యాలు. ప్రస్తుతం దాదాపు 150 దేశాలు మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణిస్తున్నాయి. భార్య లైంగిక స్వయంప్రతిపత్తిని భర్త అయినా సరే దెబ్బతీయరాదనీ, అది నేరపూరిత చర్య అవుతుందనీ ఈ చట్టాలు భావిస్తున్నాయి. సకల ప్రజాస్వామ్య దేశాలకూ భారత్ తల్లిలాంటిదని చెప్పుకుంటున్న మనం మాత్రం మారిటల్ రేప్ విషయంలో ఇంకా తడబాటు ప్రదర్శించటం సబబేనా దాంపత్య జీవనంలో భర్తలు సాగించే హింసను మన దగ్గర మహిళలు మౌనంగా భరిస్తున్నారు. భరించ శక్యం కాని స్థితి ఏర్పడినప్పుడు మాత్రమే బయటికొస్తున్నారు. భర్త లైంగిక నేరానికి పాల్పడుతున్నాడని వారిలో అతి కొద్దిమంది మాత్రమే వెల్లడిస్తున్నారు. స్నేహ అనే స్వచ్ఛంద సంస్థ డేటా ప్రకారం ముంబైలోని ధారవిలో ఈ సంస్థ ముందు 3,878 ఫిర్యాదులు దాఖలుకాగా అందులో 52.11 శాతం లైంగిక హింసకు సంబంధించినవే. 19.33 శాతంమంది తమ భర్త తమపై పదే పదే అత్యాచారానికి పాల్పడుతున్నాడని తెలిపారని ఆ సంస్థ అంటున్నది. భార్య అభీష్టాన్ని బేఖాతరు చేయటం నేరమన్న స్పృహ పురుషుడిలో కలగాలంటే మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించటం ఒక్కటే మార్గం. ఇందుకు భిన్నంగా ఆలోచించటం జనాభాలో సగానికి అన్యాయం చేయటమే.

## బాబూ.. వరద సంక్షోభం నుంచి సంపద సృష్టించుకున్నారా



కాకినాడ: విజయవాడ వరదలతో కూటమి అసలు స్వరూపం బయటపడిందన్నారు మాజీ మంత్రి కురసాల కన్నబాబు. సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంతో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినట్టు చెప్పుకొచ్చారు. దాతల నుండి వచ్చిన సాయాన్ని హారతి కర్పూరం చేశారని ఆరోపించారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. వరదలను చంద్రబాబు పండుగ చేసుకున్నారు. సంక్షోభం నుండి సంపద సృష్టించినట్లు ఉంది. సకాలంలో వరద సహయక చర్యలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. కూటమి అసలు స్వరూపం ఏమిటో బయట పడింది. ప్రజలు ఏమనుకుంటారో అని సిగ్గులేకుండా ప్రభుత్వం ఉంది. వినాయక చవితి, దసరా చందాలు వసూలు చేసినట్లు చంద్రబాబు వరదలకు సహాయం వసూలు చేశాడు. రూ.368 కోట్లతో ఎంత మందికి భోజనాలు పెట్టారు. కృష్ణా, గోదావరి వరదలకే చంద్రబాబు హడావిడి చేశాడు. కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు రూ.28 కోట్లు ఖర్చు చేశారా?. డ్రోన్లకు రూ.2కోట్లు ఖర్చు చేశారంట. చంద్రబాబు సర్కార్‌కు వరదొచ్చినా.. కరువొచ్చినా పండుగే. ఇది మంచి ప్రభుత్వం అని చెబుతున్న కూటమి నేతలు చెబుతున్నారు. వరద లెక్కలకు తేడా చూడమని ప్రజలను కోరుతున్నాం. నష్టపోయిన లక్షలాది ఎకరాల్లో పంటలకు ఎన్యూమరేషన్ జరగలేదు. ఇన్ని లెక్కలు వేసుకుంటున్న మీకు ప్రజలు ఏ లెక్క వేస్తారో అర్థం కావడం లేదా ఎన్నో సంస్థలు.. స్వచ్చంద సంస్థలు వరద బాధితులకు సాయం చేశాయి. వైఎస్సార్‌సీపీ కూడా ముందుకు వచ్చి వరద సాయం అందించింది. దాతల నుంచి వచ్చిన వరద సాయాన్ని హారతి కర్పూరం చేశారు. ఇప్పటికీ విజయవాడలో సాయం అందలేదని వరద బాధితులు ఆందోళనలు చేస్తున్నారు. వరద నష్టం కోసం మేయర్ అడిగితే విజయవాడ అధికారులు ఎందుకు నిరాకరించారు. ఇంత దుర్మార్గంగా ఖర్చు చేశామని లెక్కలు ఎలా రాస్తారు. రేపు ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రజలు మన గురించి ఎలా ఆలోచిస్తారు అని చంద్రబాబుకు ధ్యాసే లేదు' అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

## చరిత్రలో తొలిసారి..న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో దుర్గా పూజ..!



న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో దుర్గా మాత్ర విగ్రహాలు కొలువుదీరాయి. న్యూయార్క్ నగరంలో ఉండే ఎన్‌ఆర్‌ఐలు ఈ దుర్గాపూజకు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఇదివరకటి మాదిరిగా వీడియో చాట్‌ల ద్వారా పూజలు జరుపుకోవాల్సిన పనిలేదు. ఈ దుర్గామాత విగ్రహాలను యూఎస్‌ఏ బెంగాలి క్లబ్ ఏర్పాటు చేసింది. ప్రారంభ పూజ అక్టోబర్ 5,6 తేదీల్లో ఘనంగా జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలను పలువురు నెటిజన్లు "న్యూయార్క్ నగరం నడిబొడ్డున భారతీయ సంస్కృతి" అనే క్యాప్షన్‌తో సోషల్‌మీడియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. అలాగే రుచికా జైన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అందుకు సంబంధించిన ఓ వీడియోని కూడా షేర్ చేసింది. అందులో రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాల గురించి వివరించింది. దశమి పూజతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ చారిత్రాత్మక ఘటన సిందూర్ ఖేలా టైమ్స్ స్క్వేర్ వద్ద కూడా చోటుచేసుకుంది. ఈ పండుగ ఆచారం ఐక్యత ఆవశక్యత గూర్చి చాటిచెబుతోంది. ఇలా ఈ నవరాత్రులను యునైటెడ్ కింగ్‌డమ్, లండన్, లీసెస్టర్?, బర్మింగ్‌హామ్ వంటి నగరాల్లో భారత సంతతి విదేశీయులు ఎంతో ఉత్సాహంగా జరపుకుంటున్నారు. ఆ వేడుకల్లో వివిధ సాంస్కృతిక బృందాలు ఈవెంట్‌లు, గర్బా పార్టీలు నిర్వహిస్తున్నాయి. నిజానికి ఈ చారిత్రాత్మక ఘటనలు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి ఒక గొప్ప అవకాశంగా ఉపయోగపడతాయి. అలాగే ఆస్ట్రేలియాలో కూడా భారతీయులంతా ఒకచోట చేరి ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం విశేషం.

## తెలంగాణలో కులగణన విధివిధానాలపై కసరత్తు



**హైదరాబాద్, :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు , సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో ,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక , బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## ఎన్నికల పోరులో గెలిచిన రెజ్లర్.. మెజారిటీ ఎంతంటే..?



**న్యూఢిల్లీ,:** హర్యానా ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. ఇక్కడి జులనా స్థానంపై అందరి దృష్టి ఉంది. ఇక్కడి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యేగా జేజేపీకి చెందిన అమర్జీత్ ధండా ఉన్నారు. ఈసారి కాంగ్రెస్ ఒలింపియన్ రెజ్లర్ వినేష్ ఫోగట్‌ను రంగంలోకి దించింది. కెప్టెన్ యోగేష్ ను బీజేపీ ఆమెపై పోటీకి దించింది. రెజ్లర్ కవిత దుగ్గల్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ టికెట్ ఇచ్చింది. దీంతో ఈ ఫలితంపై అందరి చూపు ఉంది. 15 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం.. జులనా స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వినేష్ ఫోగట్ దాదాపు 6000 పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలిచింది. అయితే ప్రారంభ ట్రెండ్స్‌లో బీజేపీ అభ్యర్థి కెప్టెన్ యోగేష్ బైరాగి ఆధిక్యంలో ఉండగా.. చివర రౌండ్లలో ఆయన వెనకబడ్డారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జననాయక్ జనతా పార్టీ అభ్యర్థి అమర్జీత్ ధండా విజయం సాధించారు. బీజేపీకి చెందిన పర్మిందర్ సింగ్ ధుల్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# పారిశుధ్య కార్మికుల బతుకులు మార్చలేరా



'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్లు నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుం టున్నారు. ఈ అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి రోజు స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3 శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మాత్రం మార్చలేకపో పోతున్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తల మీద చల్లుకుంటే సరిపోదు. వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికుల చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశ పెట్టి వారు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. వారి వేతనాలు పెంచి గౌరవం, భరోసా, భద్రత కల్పించి వారి బతుకుల్లో వెలుగు నింపాలి. సఫాయి కార్మికులు యాచకులు కాదు. వారి వెల కట్టలేని శ్రమ శక్తిని గుర్తించి న్యాయం చేయాలి.

# సుప్రీంకోర్టు ఆగ్రహం



తాము మూడేళ్ల క్రితం స్పష్టంగా ఆదేశించినా– దేశంలోని పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబరు 19లోగా తగు చర్యలు తీసుకోవాలని, ఇదే తాము ఇస్తున్న చివరి అవకాశమని ఘాటుగా హెచ్చరించింది. దేశంలోని పేదల పట్ల, వలస కార్మికుల సంక్షేమం పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ స్థాయిలో స్పందించటం అభినందనీయం. తనకు తానుగా అన్నార్తులకు అండగా నిలవకపోగా, సుప్రీం చెప్పిన తరువాత కూడా ఇన్నేళ్లూ పట్టించుకోని మోడీ ప్రభుత్వం తీరు ఆక్షేపణీయం. "దేశంలో ఏ ఒక్కరూ పస్తులతో పడుకున్నా మన స్వాతంత్ర్యానికి సంపూర్ణత లేదన్నట్టే!" అన్నారు మహాత్మా గాంధీ. ఆ మాట ప్రకారం చూస్తే%%% ఆడంబరంగా అమృతోత్సవం జరుపుకొన్న 75 ఏళ్ల స్వరాజ్య పాలన తరువాత కూడా మనం ఇంకా సంపూర్ణత సాధించలేదు. దేశంలో రోజూ 19 కోట్ల మంది ప్రజలు ఖాళీ కడుపుతో పడుకుంటున్నారని జాతీయ ఆరోగ్య సర్వే నివేదించింది. అన్ని తరగతుల ప్రజలూ నిత్యావసరాల కోసం నానా ఇక్కట్లూ పడుతున్న పరిస్థితి రోజురోజుకీ పెరుగుతోంది. రెక్కాడితేనే కాని డొక్కాడని కోట్లాదిమంది శ్రామికుల జీవనం మరింత దుర్భరంగా మారింది. 2020 నాటి కోవిడ్ కాలం ఈ దుర్భర దృశ్యాన్ని దేశానికి కళ్లకు కట్టినట్టు చూపించింది. రోజువారీ పని ఒక్కసారిగా ఆగిపోతే– వలస కార్మికులు ఆ మరుసటి రోజుకే కడుపు నింపుకోవడం కనాకష్టమైన దుస్థితిని దృశ్యమానం చేసింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకొని, దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదని, తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు చేసి, బియ్యం వగైరా దినుసులు అందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇది జరిగి మూడేళ్లు పూర్తయినా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. పైగా తమ పాలనలో దేశం బ్రహ్మాండంగా వెలిగిపోతున్నట్టు, ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమించి, అందరూ ధనికులైపోతున్నట్టు గొప్పలు వల్లించింది. అంతర్జాతీయ ఆకలి సూచిలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందనిబీ పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా పరిస్థితి అధమంగా ఉందని నివేదికలు వెల్లడిస్తే, అవన్నీ తప్పుడు లెక్కలని అధికార బిజెపి నాయకులు ఖండించటానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజల దైనందిన సమస్యలను గాలికొదిలేసి, ఉద్వేగ ఉద్రేక రాజకీయాలతో దేశాన్ని ఊగించటానికి ప్రధాని మోడీ సహా కాషాయ నేతలు తెగించారు. వాస్తవాలతో సంబంధం లేని ఉద్వేగాలూ, ఉన్మాదాలూ ఏ సమస్యనూ పరిష్కరించలేవు. పైగా పరిస్థితిని జటిలం చేస్తాయి. మోడీ హయాంలో జరిగిందిదే! ప్రపంచంలో 82 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతుంటే – అందులో 20 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నారు. రోజూ పస్తులతో పడుకుంటున్న అన్నార్తుల్లో 24 శాతం మంది మనవాళ్లే! ఆకలి, పోషకాహార లేమి కారణంగా రోజూ 4500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఇలాంటి దుస్థితి నుంచి గట్టెక్కించటానికి యుపిఎ – 1 ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటివి ఎంతోకొంత దోహదపడ్డాయి. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నిధులు తగ్గించి ఈ చట్టాలను నిర్వీర్యం చేశారు. అంబానీ – అదానీ వంటి కార్పొరేట్లను అత్యంత సంపన్నులుగా మార్చే పథకాలూ విధానాలు చేపట్టి, సాధారణ ప్రజల అభివృద్ధిని గాలికొదిలేశారు. ఈ నయాఉదారవాద ఆర్థిక విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగుల నిజవేతనాలు భారీగా తగ్గిపోగా, నిత్యావసరాల ధరలు ఆకాశానికి ఎగసాయి. ఎగుమతి– దిగుమతి విధానంలోనూ కార్పొరేటు అనుకూల నమూనానే పాటించటం వల్ల వంటనూనె తదితర నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపోయాయి. నువ్వులు, వేరుశనగ కాయలు, ఆయిల్ పామ్ గెలల ధరలు దారుణంగా తగ్గిపోయాయి. ఇటు రైతులకు నష్టం, అటు వినియోగదారులకు కష్టం కలిగించే కేంద్రం అంబాదానీ విధానం దేశానికి ప్రమాదకరం. సుప్రీంకోర్టు చీవాట్లు తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం తన విధివిధానాలను, ప్రాధాన్యాలను ప్రజానుకూలంగా మార్చుకోవాలి. తక్షణమే వలస కార్మికులకు, పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించి, కేరళ తరహాలో పూర్తిస్థాయి నిత్యావసర వస్తువులను ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా అందజేయాలి.

## దుర్గాపూజను శక్తిమంతంగా మార్చిన క్రెడిట్ ఆ సమరయోధుడికే దక్కుతుంది..!



కోల్‌కతాలో దుర్గాపూజ వేడుకలు ఎంత ఆర్భాటంగా ఘనంగా జరుగుతాయో తెలిసిందే. అంతేగాదు అక్కడ చేసే దుర్గా వేడుకలు యునెస్కో గుర్తింపును కూడా అందుకున్నాయి. అంతలా చరిత్రలో పేరుగాంచడానికి కారణం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ చంద్రబోస్. ఆయన విశాల దృక్పథం సరికొత్త పూజా ఆవిష్కరణకు నాంది పలికింది. దేశభక్తిని పెంపొందించే వేదికలా.. బహింరంగంగా అంతా కలిసి చేసుకునే వేడుకగా మలిచారు. అలా కోల్‌కతాలో ఈ వేడుకలు బహిరంగంగా పెద్ద కోలాహలంగా జరగడం ప్రారంభమయ్యింది. సామాన్యుడు కూడా ఈ పండుగలో పాలుపంచుకోవాలనే సంకల్పం నెరవేరేలా మార్పులు తీసుకొచ్చారు. నవరాత్రుల సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కోల్‌కతాలో జరిగే దుర్గాపూజ వేడుకను ఎలా మార్చారు..? అంతలా గుర్తింపు వచ్చేందుకు కారణమైనవి ఏంటి?..తదితరాల గురించి సవివరంగా చూద్దామా..!. పశ్చిమ బెంగాల్‌లో ఈ వేడుకలు మొదట్లో జమిందార్లు నిర్వహించేవారు. ఆ తర్వాత 1610లో బరిషాకు చెందిన సవర్ణ చౌదరి కుటుంబం చేసే వేడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలన్నీ ఘనంగా నిర్వహించినప్పటికీ ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ప్రభావితం చేయలేకపోయాయి. అయితే నేతాజీ స్వాతం?త్ర్యం కోసం రకరకాల ప్రణాళికతో ముందుకు పోతున్న ఆయనకు ఈ వేడుక ఎంతాగానో ఆకర్షించింది. ఈ వేడుకును అందర్ని కలుపుకునే నిర్వహించి దీంతో స్వాతంత్ర సమరయోధులను సంఘాన్ని ఏర్పరుచుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన పుట్టింది. ఆ క్రమంలో నేతాజి 'సర్బోజోనిస్' అనే పేరుతో 10 రోజుల వేడుకలు నిర్వహించారు. ఆయనే ఆ కమిటీ అధ్యక్షుడిగా ఉండి ఈ పండుగ జయప్రదమయ్యేలా ముందుండి నడిపించారు. ఇక్కడ సర్బోజోనిన్ అంటే సమాజంలోని అందరి పండుగ అని అర్థం. బెంగాల్ వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంలా అంగరంగ వైభవంగా ఈ వేడుకలు ఇప్పటికి కొనసాగడం విశేషం.



### ఖైదీలు పూజించే హక్కు..

1920లో బోస్ మాండలే జైలులో ఉన్నప్పుడు తన రాజకీయ గురువు బసంతీ దేవికి దుర్గాపూజ గురించి వివరిస్తూ లేఖ రాశారు. ప్రతి ఏడాది ఒకసారి వచ్చే ఈ నవరాత్రుల పండుగలో జైలులో ఉన్న తన బిడ్డల సందర్శించి వారి బాధలను తొలగిస్తుంది. అందువల్ల తాము కూడా పూజించుకునే హక్కు ఉందంటూ ఓ నినాదం లేవనెత్తారు నేతాజీ. ఆ కాలంలో క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం తరుపున రూ. 1200 గ్రాంట్ వచ్చేది. అలానే మాకు కూడా కావలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ వంతుగా రూ. 140లు, ప్రభుత్వం తరుపు నుంచి రూ. 660లు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. అయితే దీన్ని ఖైదీల జీతం నుంచే మినహించమని బ్రిటిష్ అధికారులు ఆదేశించడం నచ్చక నేతాజీ బర్మాలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం పంపారు. అయితే అది కూడా తిరస్కరింపబడింది. దీంతో ఆయన ఖైదీలకూ కూడా తమ మతపరమైన ఆచారాలను నిర్వహించుకునే హక్కు ఉందంటూ నిరాహార దీక్ష ప్రారంభించారు. అలాగే సరస్వతి పూజకు అదనంగా రూ. 60 ఇవ్వాలిన డిమాండ్ చేశారు. ఈ ఘటన దావనంలా వ్యాప్తి చెందడంతో బ్రిటిష్ ప్రభుత్వం దిగి వచ్చి ఖైదీలు ఒక్కొక్కరికి పూజ నిమిత్తం రూ. 30 మంజూరు చేసింది. ఇది తక్కువ మొత్తమే అయినా ఖైదీల హక్కులను హైలెట్ చేసింది.

### పూజా సంప్రదాయంలో మార్పులు..

ఎచ్చల విగ్రహ సంప్రదాయంలో దుర్గా దేవత ఆరాధన తీసుకొచ్చారు. అంటే ఒకే పైకప్పుకింద పూజించటం అని చెప్పొచ్చు. దుర్గమ్మ ఆమె పిల్లలు అంతా ఒకే వేదికపై పూజలు చేసుకునేలా చేయడం. అలాగే విగ్రహ తయారీ సంప్రదాయ పద్ధతిలో కూడా మార్పులు తీసుకొచ్చారు. దుర్గమ్మ ఆమె పిల్లిలిద్దర్ని వేర్వేరు ఫ్రేమ్‌లలో తయారు చేయమని కళాకారులను కోరారు. దీని వల్ల సమయం ఆదా కావడమే గాక, ఏకకాలంలో వివిధ విగ్రహాలు రూపుదిద్దుకునే వెసులబాటు ఏర్పడింది. ఈ పండుగతో చిన్నా చితక పనులు చేసుకునే వారందర్నీ ఒకతాటిపైకి తీసుకొచ్చి మనమంతా ఒక్కటే అని చాటిచెప్పేలా ఈ పూజలో అందరూ భాగమయ్యేలా చేశారు. అట్టడుగు, ధనిక వర్గం అనేది దేవుడి సమక్షంలో ఉండదనే గొప్ప విషయాన్ని నేతాజీ ఆనాడే ప్రజల్లోకి బలంగా వెళ్లేలా చేసి, ఆ సంప్రదాయం నేటికీ కొనసాగేలా చేశారు. యావత్తు ప్రపంచం కోల్‌కతా దుర్గా పూజ సంపద్రాయానికి ఫిదా అయ్యి నమస్కరించేలా చేశారు.